జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | గురువారం 9 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 276 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రమ సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



## తమిళనాడు, కేరళ, బెంగాల్, అసోంలో

# గెలుపెవరిది?



- సి-వోటర్ ఒపీనియన్ పోల్ ప్రకారం తమిళనాడులో పోటీ హోరాహోరీ
- 41 శాతం ఓట్లతో ముందంజలో అధికార డీఎంకే కూటమి
- దాని తర్వాతి స్థానంలో 38 శాతం ఓట్లతో అన్నాడీఎంకే కూటమి
- పశ్చిమబెంగాల్లో 44 శాతం ఓట్లతో అధికార తృణమూల్ కాంగ్రెస్ ముందంజ
- బీజేపీకి 40 శాతం దక్కే అవకాశం
- అస్సాంలో మరోసారి బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం
- చివరిగా కేరళలో ఈసారి అధికార మార్పిడి తప్పేలా లేదు
- అధికార ఎల్డీఎఫ్‌కు 36 శాతం ఓట్లు మాత్రమే

2

## రిక్రూట్మెంట్ బోర్డు ద్వారానే
# జోనల్ల పోస్టుల భర్తీ



- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి
- ఇకపై ఇచ్చే నోటిఫికేషన్ల జారీకి ఈ నిర్ణయం అమల్లోనికి వస్తుంది
- జీరో వెకెన్సీ కింద పోస్టుల భర్తీని ఎప్పటికప్పుడు చేబడుతున్నందున కొత్త నిర్ణయం ద్వారా త్వరితగతిన నియామకాలు పూర్తవుతాయి

**అమరావతి**

జోనల్ స్థాయి ఉద్యోగ నియామకాల ప్రక్రియలో మరింత పారదర్శకత పెంచే విషయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కీలక నిర్ణయాన్ని తీసుకుంది. రాష్ట్రంలోని 4 జోనళ్ల కార్యాలయాలపై ఒత్తిడి తగ్గించే ఉద్దేశంతో కూడా జోనళ్ల స్థాయి పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ జారీ నుంచి ఎంపిక జాబితా ఖరారు వరకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రక్రూటుమెంటు బోర్డు (ఏపీఎంఎస్ఆర్బీ) ద్వారా జరుగుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇకపై ఇచ్చే నోటిఫికేషన్ల జారీకి ఈ నిర్ణయం - మిగతా3లో



## మతంలోని మూఢనమ్మకాలను గుర్తించే అధికారం మాకు ఉంది

- మత ఆచారాల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవన్న కేంద్ర ప్రభుత్వం
- మూఢనమ్మకాలను గుర్తించే అధికారం ఉందన్న సుప్రీంకోర్టు
- 'న్యాయమూర్తులు చట్టం విషయంలో మాత్రమే నిపుణులు, మత విషయాల్లో కాదు

2

# ఎలక్ట్రానిక్ బస్సుల వినియోగం పెంచాలి

- రోడ్ల కనెక్టివిటీతో ఎకనామిక్ యాక్టివిటీ
- జాతీయ రహదారుల నిర్మాణంతోనే జాతి నిర్మాణం
- రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టుల సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి**

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. జాతీయ రహదారులు రాష్ట్రంలోని పోర్టులతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలను కనెక్ట్ చేసేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు. సచివాలయంలో బుధవారం రహదారులు భవనాలు, రవాణా, జాతీయ రహదారి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ, పాత్ హోల్ ఫ్రీ రహదారులు, ఈవీ బస్సుల వినియోగం, వివిధ రాష్ట్రాలను అనుసంధానించేలా జాతీయ రహదారి ప్రాజెక్టుల - మిగతా3లో



## మహిళలకు రూ.2000- యువతకు ఉద్యోగాలు

- బంగాల్ కాంగ్రెస్ ఎన్నికల హామీలు
- మహిళలకు పోస్ట్-గ్రాడ్యుయేషన్ స్థాయి వరకు ఉచిత విద్య
- ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను ఏడాదిలోపు భర్తీ చేస్తాం
- బంగాల్ అసెంబ్లీ వేళ మ్యానిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ

2



## భవానీపుర్ అసెంబ్లీ స్థానానికి మమత నామినేషన్

- సువేందు అధికారితో మరోసారి ఢీ
- భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు
- కాళీఘాట్ నివాసం నుంచి అలీపుర్ సర్వే బిల్డింగ్ వరకు రోడ్ షో
- రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించిన దీదీ

2




## కాల్పుల విరమణ శాశ్వత శాంతికి దారి తీస్తుంది

- అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతించిన భారత్
- వివాదాల పరిష్కారానికి చర్చలు, దౌత్యమే సరైన మార్గం
- వాణిజ్య నౌకల రాకపోకలకు ఆటంకాలు ఉండవని ఆశిస్తున్నాం

2

# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు




- వారం రోజుల్లో కొత్త ఎన్నికల కమిషనర్ నియామకం!
- సాధ్యమైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు
- వారం రోజుల్లో కొత్త ఎన్నికల కమిషనర్‌ను నియమించే అవకాశం
- హైకోర్టుకు నివేదించిన అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్

**అమరావతి**

రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం సిద్ధమవుతోంది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల ఓటర్ల జాబితాలు సేకరించి మున్సిపల్, పంచాయతీల వారీగా జాబితా సిద్ధం చేయనుంది. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పురపాలక, పంచాయతీరాజ్ శాఖలకు వేర్వేరుగా లేఖలు రాసింది. అదేవిధంగా రాష్ట్ర ప్రణాళికశాఖ చేపట్టిన బీసీ జనాభా లెక్కింపు చివరి దశకు చేరింది. అందులో భాగంగా ఏపీలో స్థానిక - మిగతా3లో



## ప్రతి ఒక్క సమస్యను వీలైనంత
# త్వరలోనే పరిష్కరిస్తా

- ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేశ్ హామీ
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో 87వ రోజు ప్రజాదర్బార్
- అర్జీలు స్వీకరించిన మంత్రి
- ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన లోకేశ్

3

# మతంలోని మూఢనమ్మకాలను గుర్తించే అధికారం మాకు ఉంది

‘శబరిమలలో స్త్రీల ప్రవేశం’ అంశంపై జరుగుతున్న విచారణ సందర్భంగా బుధవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతపరమైన ఆచారాల్లో ఏది మూఢనమ్మకమో, కాదో నిర్ణయించే అధికారం, హక్కు న్యాయస్థానానికి ఉందని పేర్కొంది. ‘న్యాయమూర్తులు చట్టం విషయంలో మాత్రమే నిపుణులు, మత విషయాల్లో కాదు. కాబట్టి న్యాయస్థానాలు మత ఆచారాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేవు’ అన్న కేంద్ర ప్రభుత్వ వాదనకు ప్రతిస్పందనగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో, 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం శబరిమల కేసును విచారణ చేస్తోంది. ఈ ధర్మాసనంలో జస్టిస్? బి.వి. నాగరత్న, జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్?, జస్టిస్? అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్, జస్టిస్? ప్రసన్న బి.వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ ఉన్నారు. ఈ బెంచ్ ఆధ్వర్యంలో కేరళలోని శబరిమల ఆలయంతో సహా, వివిధ మత ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షపై, అలాగే వివిధ మతాల్లో ఉన్న స్త్రీ మత స్వేచ్ఛ పరిధిపై విచారణ జరుగుతోంది.

**కోర్టులకు ఆ అధికారం ఎక్కడిది?**

కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్? మెహతా, “ఒక ఆచారం మూఢనమ్మకమని కోర్టు ఎలా నిర్ణయిస్తుంది? ఒక వేళ అది మూఢనమ్మకమని భావించినప్పటికీ, దానిని నిర్ధరించాల్సింది కోర్టు కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్? 25(2)(బి) ప్రకారం చట్టసభలు (లెజిస్లేచర్?)? మాత్రమే సంస్కరణ (రిఫార్మ్? లా) చట్టాలను తీసుకురావాల్సి ఉంటుంది. ఎలా అంటే, ఒక నిర్దిష్ట ఆచారం మూఢనమ్మకం అని, దానికి సంస్కరణ అవసరమని శాసన సభలు చెప్పవచ్చు. చేతబడి లాంటి ఆచారాలను నిరోధించడానికి ఇప్పటికే అనేక చట్టాలు ఉన్నాయి” అని పేర్కొన్నారు.




**కోర్టుకు ఆ హక్కు ఉంది!**

మెహతా వాదనపై జస్టిస్ అమానుల్లా స్పందిస్తూ, “ఏదైనా మతాచారం మూఢనమ్మకమా, కాదా అని నిర్ణయించే హక్కు న్యాయస్థానానికి ఉంది. ఆ తర్వాత ఏం చేయాలనేది శాసనసభ చూసుకుంటుంది. కానీ శాసనసభ నిర్ణయమే అంతిమం అని కోర్టులో చెప్పలేరు” అని పేర్కొన్నారు. దీనిపై మెహతా స్పందిస్తూ, “మీరు లా విషయంలో నిపుణులు. మత విషయాల్లో కాదు. కనుక ఒక ఆచారాన్ని కేవలం మూఢనమ్మకంగా కోర్టు తేల్చలేదు. మనం ఎంతో వైవిధ్యమైన సమాజంలో ఉన్నాం. నాగాలాండ్‌లో మతపరమైన అంశం గా భావించేది, నాకు మూఢనమ్మకంగా అనిపిం చవచ్చు. మహారాష్ట్రలో ‘బ్లాక్ మ్యాజిక్ చట్టం’ ఉంది. అది మా ప్రాంతంలో ఉన్న ఆచారం, అందుకే మేము దానిని ఆర్టికల్ 25(2)(బి) కింద రక్షిస్తామని వారు అనవచ్చు” అని వాదించారు.

**చేతబడుల మాటేమిటి?**

దీనిపై జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ, “ఒకవేళ చేతబడి మతపరమైన ఆచారంలో భాగంగా ఉంటే, దానిని మూఢనమ్మకంగా పరిగణించలేమా? మీ వాదన ప్రకారం, చేతబడి లాంటి ఆచారాలను నిషేధించే బాధ్యత శాసనసభకు మాత్రమే ఉంది. ఒక వేళ చట్టసభలు వీటి విషయంలో మౌనంగా ఉన్నాయని, ఎవరైనా ఆర్టికల్? 32 కింద కోర్టును ఆశ్రయిస్తే, ప్రజారోగ్యం, నైతికత, శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని, ఆ ఆచారాన్ని నిషేధించడానికి కోర్టు ఆదేశాలు ఇవ్వలేదా?” అని ప్రశ్నించారు. దీనిపై సొలిసిటర్ జనరల్ స్పందిస్తూ, “ఆరోగ్యం, నైతికత, శాంతిభద్రతల పరిధిలోకి వస్తే న్యాయ సమీక్ష చేయవచ్చు. కానీ మూఢనమ్మకం అనే కారణంతో కాదు” అని సమాధానం ఇచ్చారు.

**మరో మతంలోని అభిప్రాయాలను రద్దులేరు**

జస్టిస్ నాగరత్న తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, “ఏది అత్యవసర మతపరమైన ఆచారమో నిర్ణయించేటప్పుడు, కోర్టులు ఆ నిర్దిష్ట మతానికి చెందిన తత్వశాస్త్రాన్ని మాత్రమే ఆధారంగా చేసుకోవాలి. అంతేకాని మరో మతంలోని అభిప్రాయాలను దీనికి వర్తింపజేసి, అది అత్యవసర ఆచారం కాదని చెప్పలేరు. ఆరోగ్యం, నైతికత, శాంతిభద్రతలకు లోబటి, ఆయా మతాల తత్వాన్ని బట్టే కోర్టులు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది” అని అన్నారు.

**కేసు నేపథ్యం**

2018 సెప్టెంబర్‌లో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 4:1 మెజారిటీతో శబరిమల ఆలయంలోకి 10 నుంచి 50 ఏళ్లలోపు మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. మహిళ ప్రవేశంపై నిషేధం ఉండడం రాజ్యాంగానికి విరుద్ధమని పేర్కొంది. ఆ తర్వాత 2019 నవంబర్? 14న అప్పటి సీజేఐ రంజన్? గొగోయ్? నేతృత్వంలోని ధర్మాసనం 3:2 మెజారిటీతో ఈ అంశాన్ని 9 మంది సభ్యులుగల అత్యున్నత ధర్మాసనానికి బదిలీ చేసింది.

# భవానీపూర్ అసెంబ్లీ స్థానానికి మమత నామినేషన్

బంగాల్ రాజకీయాల్లో మరోసారి హైవోల్టేజ్ పోరుకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బుధవారం తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. భారీ ర్యాలీ మధ్య అలిపుర్ సర్వే భవన్‌కు చేరుకున్న ఆమె, పార్టీ కార్యకర్తల నినాదాల నడుమ నామినేషన్ సమర్పించారు. కాళీఘాట్‌లోని తన నివాసం నుంచి ప్రారంభమైన రోడ్‌షోలో మమతా బెనర్జీ సుమారు 800 మీటర్లు నడుచుకుంటూ వెళ్లారు. మార్గమధ్యంలో అభిమానులకు చేతులు జోడించి అభివాదం చేశారు. తన జీవితంలో అన్నీ ఇక్కడి నుంచే ప్రారంభమయ్యాయని, తాను భవానీపూర్‌లోనే పుట్టి పెరిగానంటూ భావోద్వేగంగా స్పందించారు. అయితే ఈసారి భవానీపూర్ పోరు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఎందుకంటే, ఆమెకు ప్రత్యర్థిగా బీజేపీ నాయకుడు, ప్రతిపక్ష నేత సువేందు అధికారి రంగంలో ఉన్నారు. ఇప్పటికే 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో మమతా బెనర్జీని ఓడించిన సువేందు అధికారి, ఈసారి భవానీపూర్‌లో కూడా ఆమెను ఎదుర్కొంటున్నారు. దీంతో ఈ పోటీపై రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. 2021లో నందిగ్రామ్‌లో ఓటమి తర్వాత మమతా బెనర్జీ భవానీపూర్ ఉపఎన్నికలో విజయం సాధించిన విషయం తెలిసిందే. అప్పట్లో ఎమ్మెల్యే సొభాందేబ్ చట్టోపాధ్యాయ తన పదవికి రాజీనామా చేసి ఆమెకు అవకాశం కల్పించారు. ఇప్పుడు అదే భవానీపూర్ నుంచి మమతా మళ్లీ పోటీకి దిగడం గమనార్హం. ఇదిలా ఉంటే, సువేందు అధికారి ఏప్రిల్ 2న తన నామినేషన్ దాఖలు చేశారు. ఆ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య ఆయనతో కలిసి హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో సువేందు అధికారి భవానీపూర్‌తో పాటు నందిగ్రామ్ నుంచి కూడా పోటీ చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మమతా బెనర్జీ ఇప్పటికే పలు సభలు నిర్వహిస్తున్నారు. బీజేపీని “బంగాలీ సంస్కృతికి బాహ్య శక్తి”గా చిత్రీకరిస్తూ విమర్శలు చేస్తున్నారు. “ఎగ్ అండ్ ఫిష్” వ్యాఖ్యలతో ప్రాంతీయ భావోద్వేగాలను ప్రస్తావిస్తున్నారు. అలాగే ఇతర



రాష్ట్రాల్లో బంగాలీ కార్మికులపై జరుగుతున్న దాడుల అంశాన్ని కూడా ఆమె ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు. ఇక తృణమూల్ కాంగ్రెస్ తమ ఎన్నికల ప్రచారంలో సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా లక్ష్మీర్ భండార్ పథకాన్ని హైలైట్ చేస్తోంది. ఈ పథకం కింద సాధారణ వర్గ మహిళలకు నెలకు రూ.1500, ఎస్సీ/ఎస్టీ మహిళలకు రూ.1700 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించింది. అలాగే నిరుద్యోగ యువతకు కూడా నెలకు రూ.1500 అందిస్తామని హామీ ఇస్తోంది. మరోవైపు, బీజేపీ అక్రమ వలసదారుల అంశాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని ప్రచారం సాగిస్తోంది. నందిగ్రామ్ ఫలితాన్ని భవానీపూర్‌లో పునరావృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సువేందు అధికారి నామినేషన్ సందర్భంగా మాట్లాడిన అమిత్ షా, “ఈసారి ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదు. ఎవరూ ఓటర్లను అడ్డుకోలేరు. టీఎంసీని బంగాళాఖాతంలో కలిపేయాలి” అంటూ కార్యకర్తల్లో జోష్ నింపారు. నామినేషన్ సందర్భంగా మమతా బెనర్జీతో పాటు పలువురు పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు. కోల్?కతా మేయర్ ఫిర్హాద్ హకీం సతీమణి రూబీ హకీం, స్థానిక నేతలు కూడా పాల్గొన్నారు. భవానీపూర్ ప్రాంతాన్ని మినీ ఇండియాగా అభివర్ణిస్తూ, వివిధ మతాలు, భాషల ప్రజలు కలిసి జీవిస్తున్న ప్రాంతమని టీఎంసీ ప్రచారం చేస్తోంది.

అయితే ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించడంపై మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. “చాలా మంది పేర్లు ఓటర్ లిస్ట్ నుంచి తొలగించారు. ఎందుకు ఇలా జరిగిందో అర్థం కావడం లేదు. ఈ విషయంపై మేము మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం” అని ఆమె తెలిపారు. ఈసారి బంగాల్? అసెంబ్లీకి మొత్తం 294 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# కాల్పుల విరమణ శాశ్వత శాంతికి దారి తీస్తుంది

అమెరికా– ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ స్వాగతించింది. రెండు వారాల కాల్పుల విరమణ పశ్చిమాసియాలో శాశ్వత శాంతికి దారి తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. యుద్ధం వల్ల ఆ ప్రాంతంలో ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొంది. ప్రపంచ ఇంధన సరఫరాతో పాటు అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థల్లో తీవ్ర అంతరాయం ఏర్పడిందని తెలిపింది. ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్చలు, దౌత్యపరమైన సంప్రదింపులే సరైన మార్గాలని వెల్లడించింది. అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగాలని తాము కోరుకుంటున్నట్లు విదేశాంగశాఖ స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌తో రెండు వారాల కాల్పుల విరమణ, సైనిక చర్యను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన తర్వాత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ సలహాను జారీ చేసింది. అలాగే, హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకల గురించి భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడారు. ఇప్పటికే అనేక నౌకలు హర్మజ్ జలసంధిని దాటాయని, గల్ఫ్ దేశాల్లోని భాగస్వాములందరితో సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు. భారత నౌకలను వీలైనంత త్వరగా వెనక్కి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

మరోవైపు, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం జరిగింది. ఇరాన్, అమెరికా రెండూ రెండు వారాల పాటు ఘర్షణలకు విరామం ప్రకటించాయి. హర్మ్యూజ్ జలసంధిని రెండు వారాల పాటు తాత్కాలికంగా తెరుస్తున్నట్లు ఇరాన్? విదేశాంగ మంత్రి సయ్యద్? అబ్బాస్ కూడా ప్రకటించారు. అంతకుముందు, చమురు రవాణా మార్గానికి కీలకమైన హర్మ్యూజ్? జలసంధిని తెరిచేందుకు ఇరాన్? అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? కూడా ప్రకటించారు. దీంతో ఆ దేశంపై రెండు వారాల పాటు ఎటువంటి దాడులు చేయబోమని ఆయన స్పష్టం చేశారు. అయితే, యుద్ధ ముగింపునకు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్ తనతో చర్చలు జరిపారని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌పై దాడులు నిలిపివేయాలని తనను కోరారని చెప్పారు.

**భారతీయులకు వీజూా అడ్వైజరీ**

ఇదిలా ఉండగా, కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన కొద్ది గంటల తర్వాత టెహ్రాన్?లోని భారత రాయబార కార్యాలయం ఓ అడ్వైజరీ జారీ చేసింది. వీలైనంత త్వరగా భారత పౌరులు ఇరాన్? విడిచి రావాలని సూచించింది. ఎంబసీ అధికారుల సూచనతో సురక్షిత మార్గాల ద్వారా రావాలని వెల్లడించింది. అయితే, భారత ఎంబసీని సంప్రదించకుండా ఎవరూ సరిహద్దువైపు వెళ్లవద్దని పేర్కొంది. “పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా, ఇరాన్‌లో ఉన్న భారత పౌరులు, రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలి. వారు సూచించిన మార్గాలను ఉపయోగించి, త్వరితగతిన ఇరాన్ నుంచి నిష్క్రమించాలి.” అని భారత రాయబార కార్యాలయం ఎక్స్?లో పోస్ట్ చేసింది. అలాగే, అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఎంబసీ హెల్ప్?లైన్? నెంబర్లు, ఈమెయిల్? ఐడీని అందుబాటులో ఉంచింది.

భారత ఎంబసీ హెల్ప్‌లైన్లు నంబర్లు: 989128109115, 989128109109, 989128109102, 989932179359

ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో ఘర్షణలు తలెత్తినప్పుడు విద్యార్థులతో సహా దాదాపు 9,000 మంది భారతీయులు ఇరాన్‌లో ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అయితే, ఇప్పటివరకు దాదాపు 1,800 మంది భారతీయులు స్వదేశానికి తిరిగి వచ్చినట్లు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 28న అమెరికా– ఇజ్రాయెల్? జరిపిన సంయుక్త దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతిచెందారు. ఆయనతో పాటు మరికొంత మంది ఉన్నతాధికారులు కూడా చనిపోయారు. ?అందుకు, ప్రతీకార చర్యగా ఇస్లామిక్ రిపబ్లిక్ యుద్ధానికి దిగింది. దీంతో ఈ యుద్ధం మొత్తం గల్ఫ్ ప్రాంతానికి విస్తరించింది.

## తమిళనాడు, కేరళ, బెంగాల్, అసోంలో గెలుపెవరిది?

తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాంలో ఈ నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలపై ఇప్పటికే పలు సర్వే సంస్థలు ఓటర్ల నుంచి అభిప్రాయ సేకరణలు చేసి ఫలితాలు ప్రకటించాయి. ఇప్పుడు సీఓటర్ సంస్థ తన తాజా సర్వేలో ఆయా రాష్ట్రాల్లో తాజాగా మారిన పరిస్థితుల ఆధారంగా మరింత పక్కాగా తన సర్వే ఫలితాలను వెల్లడించింది. సీఓటర్ తాజాగా నిర్వహించిన తాజా ఒపీనియన్ పోల్ ఫలితాలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం.. సి–వోటర్ ఒపీనియన్ పోల్ ప్రకారం తమిళనాడులో పోటీ హోరాహోరీగా కొనసాగుతోంది. అధికార డీఎంకే కూటమి 41 శాతం ఓట్లతో ముందంజలో ఉండగా, దాని తర్వాతి స్థానంలో 38 శాతం ఓట్లతో అన్నాడీఎంకే కూటమి ఉంది. విజయ్ కొత్త పార్టీ టీవీకేకు అధికారం సంగతి తర్వాత.. కనీస సీట్లు రావడం కూడా కష్టమేనని తేలిపోయింది. పశ్చిమబెంగాల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ 44 శాతం ఓట్లతో ముందంజలో కనిపిస్తోంది. బీజేపీకి 40 శాతం దక్కే అవకాశం ఉందని సర్వేలో తేలింది. అలాగే అస్సాంలో మరోసారి బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు ఖాయంగా కనిపిస్తోందని సీఓటర్ ఒపీనియన్ పోల్ తేల్చింది. అస్సాంలో, బీజేపీ కూటమి 48 శాతం ఓట్లతో ఆధిక్యంలో ఉండగా, కాంగ్రెస్ కూటమి 35శాతం ఓట్లు మాత్రమే సాధించే అవకాశం ఉందని ఈ సర్వేలో తేలింది. చివరిగా కేరళలో ఈసారి అధికార మార్పిడి తప్పేలా లేదు. అధికార ఎల్డీఎఫ్ కు 36 శాతం ఓట్లు మాత్రమే లభిస్తున్నాయని సీఓటర్ సర్వే తెలిపింది. విపక్ష యూడీఎఫ్ మాత్రం 40 శాతం ఓట్లతో ఆధిక్యంలో ఉన్నట్లు తేలింది. ఈ నాలుగు రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ఫలితాలు మే 4న వెలువడనున్నాయి.

## మహిళలకు రూ.2000- యువతకు ఉద్యోగాలు



అసెంబ్లీ ఎన్నికల వేళ బంగాల్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ భారీ హామీలు ప్రకటించింది. బంగాల్‌లో అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు 2 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొంది. ఈ మేరకు ఎన్నికల మ్యానిఫెస్టోను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విడుదల చేశారు. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని ఖర్గే తెలిపారు. విద్యార్థినులకు పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల వరకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. దీనికయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని ఖర్గే పేర్కొన్నారు. సన్నకారు, భూమిలేని రైతులకు ఏడాదికి 15 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించారు. వ్యవసాయ అవసరాల కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని ఖర్గే స్పష్టం చేశారు. ‘యువ సమ్మాన్’ పథకం కింద ప్రభుత్వంలో ఉన్న ఖాళీ పోస్టులను ఏడాదిలోగా భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. బంగాల్‌లోని ప్రతి జిల్లాలో కృత్రిమ మేధ, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఖర్గే వెల్లడించారు.

## ఉగ్రవాద సంస్థలతో లింక్

## ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు



ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు జమ్ము కశ్మీర్? లెఫ్టినెంట్? గవర్నర్? మనోజ్ సిన్హా. లష్కర్–ఎ–తొయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌తో లాంటి ఉగ్రవాద సంస్థలతో సంబంధాల నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 311(2)(సి) ప్రకారం తొలగించినట్లు బుధవారం అధికార వర్గాలు తెలిపాయి. ఫర్హత్ అలీ ఖండే, మహమ్మద్ షఫీ దార్‌ను ఉద్యోగం నుంచి తొలగించినట్లు చెప్పాయి. ప్రభుత్వ సంస్థల నుంచి ఉగ్రవాద శక్తులను నిర్మూలించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ‘ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్’ విధానంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నాయి.

2011లోనే ఫర్హత్ అలీ ఖండే అరెస్ట్

రాంబన్ జిల్లా విద్యాశాఖలో క్లాస్– ఉద్యోగి ఫర్హత్ అలీ ఖండే హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ కోసం పనిచేస్తున్నాడని అధికారులు గుర్తించారు. ఆ ప్రాంతంలో ఉగ్రవాద కార్యకలాపాలను పునరుద్ధరించడానికి, నెట్‌వర్క్‌ల నిర్మాణానికి తన ప్రభుత్వ పదవిని ఒక ముసుగుగా వాడుకుంటున్నాడని ఆరోపణలు ఉన్నట్లు తెలిపారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఉగ్రవాదుల కుటుంబాలకు నిధులు పంపిణీ చేసే హవాలా నెట్‌వర్క్‌పై 2011లో జరిగిన దర్యాప్తులో ఖండే మొదటిసారిగా భద్రతా సంస్థల కంట్లో పడ్డాడు. అదే ఏడాది అతడిని అరెస్టు చేసినప్పటికీ, తరువాత బెయిల్ పొంది తన కార్యకలాపాలను కొనసాగించాడని ఆరోపణలు ఉన్నాయి. అతడు ఉగ్రవాద నెట్‌వర్క్‌లతో సంబంధాలు కొనసాగిస్తూ, మధ్యవర్తిగా వ్యవహరించాడని దర్యాప్తులో వెల్లడైంది. 2022లో అతడిపై ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారని పేర్కొన్నారు.

**బెయిల్‌పై వచ్చి ఉగ్రవాద కార్యకలాపాలు**

“2011 ఏప్రిల్ వరకు ఫర్హత్ హిజ్బుల్ ముజాహిదీన్ కోసం పనిచేస్తున్నాడనే విషయం మాకు తెలియదు. ఏడు ఉగ్రవాద కుటుంబాలకు నిధులు పంపిణీ చేస్తున్న క్రమంలో జమ్ము కశ్మీర్ పోలీసులు పట్టుకున్న ఒక హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాది విచారణలో అతడి పేరు చెప్పాడు. అప్పుడు పోలీసులు ఫర్హత్‌ను అదుపులోకి తీసుకుని జైలులో పెట్టారు. కానీ 2011 అక్టోబర్‌లో అతడు బెయిల్ పొంది తన ఉగ్రవాద కార్యకలాపాలను కొనసాగించాడు.” అని అధికార వర్గాలు వెల్లడించాయి.

**క్రియాశీల ఉగ్రవాద సహచరుడిగా మారిన దార్**

మరో ఉద్యోగి బండిపోరాకు చెందిన మహమ్మద్ షఫీ దార్ గ్రామీణాభివృద్ధి శాఖలో పనిచేస్తున్నాడని, అతడిది కారుణ్య నియామకమని అధికారులు తెలిపారు. అతడు లష్కర్–ఎ–తొయిబాకు ఉగ్రవాద సహచరుడిగా వ్యవహరిస్తున్నాడని గుర్తించారు. ఉగ్రవాదుల కదలికలను సులభతరం చేయడం, సురక్షిత గృహాలను ఏర్పాటు చేయడం, భద్రతా దళాల గురించి సున్నితమైన సమాచారాన్ని పంచుకోవడం సహా రవాణా, ఆపరేషనల్ మద్దతును అందిస్తున్నాడని ఆరోపణలు ఉన్నట్లు చెప్పారు. 2025 ఏప్రిల్‌లో జరిగిన సంయుక్త నాకా తనిఖీలో దార్ పట్టుబడ్డాడు. అతడి వద్ద నుంచి ఏకే–56 రైఫిల్, గ్రెనేడ్‌తో సహా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వర్గాలు తెలిపాయి. అనంతరం జరిపిన విచారణలో అతడు క్రియాశీల ఉగ్రవాద సహచరుడిగా మారాడని, భద్రతా దళాలపై దాడుల ప్రణాళికలో పాలుపంచుకున్నాడని ఆరోపణలు ఉన్నట్లు తేలింది.

**90 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు**

ఇప్పటివరకు జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాద సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు ఎదుర్కొంటున్న 90 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులను తొలగించారు. ఉగ్రవాదాన్ని నిర్మూలనకు, ప్రభుత్వ వ్యవస్థలో దేశానికి హానికరమైన ఏ అంశమూ పనిచేయకుండా చూసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం నుంచి ఉగ్రవాదమనే క్యాన్సర్ అంతం చేసే వరకు తాను విశ్రమించబోనని లెఫ్టినెంట్ గవర్నర్? మనోజ్ సిన్హా ఇటీవల వ్యాఖ్యానించారు. భద్రతా సంస్థలు ఉగ్రవాద మహమ్మారిని పూర్తిగా, శాశ్వతంగా అంతం చేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

సంస్థలు, గ్రామ పంచాయతీ ఎన్నికలను సాధ్యమైనంత త్వరగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నియామకాన్ని వారం రోజుల్లో చేపట్టే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రణాళికశాఖ చేపట్టిన బీసీ జనాభా లెక్కింపు చివరి దశకు చేరిందని నివేదించారు. ఇప్పటి వరకు 99.44 శాతం వివరాలు సేకరించారని, మరో పది రోజుల్లో ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ కోటాను నిర్ణయించేందుకే రాష్ట్రప్రభుత్వం రాజీవ్ రంజన్ మిశ్ర కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు.

**బాధ్యతలు తీసుకున్న ప్రత్యేక అధికారులు**

గ్రామపంచాయతీల కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు ఇప్పటికే బాధ్యతలు తీసుకున్నారని అడ్వొకేట్ జనరల్ హైకోర్టుకు వెల్లడించారు. పూర్తి వివరాలు కోర్టు ముందు పెట్టేందుకు సమయం కోరారు. అందుచేత విచారణను ఈనెల(ఏప్రిల్)16కు హైకోర్టు వాయిదా వేసింది. ఈ విధంగా ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్.రఘునందన్‌రావుతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఉత్తర్వులు జారీచేసింది.

అయితే బీసీ జన గణన, వర్గీకరణ చేపట్టకుండా రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించబోతున్నారని పేర్కొంటూ రాష్ట్ర బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు గత ఏడాది హైకోర్టులో పిల్ వేశారు. బీసీ జనాభాను లెక్కించి, అందుకు అనుగుణంగా రిజర్వేషన్లు ఖరారు చేసి రాష్ట్ర పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. మరోవైపు న్యాయవాది తాండవ యోగేష్ పిల్ దాఖలు చేస్తూ 13,325 గ్రామపంచాయతీలకు, 123 పట్టణ స్థానిక సంస్థలకు పదవీ కాలం ముగియడంతో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ వ్యాజ్యాలపై హైకోర్టు విచారణ జరుపుతోంది.




**ముగిసిన పాలకవర్గాల పదవీ కాలం**

మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం నుంచి సంకేతాలు వెలువడుతున్న క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం అందుకు తగ్గ ఏర్పాట్లను చేస్తోంది. అందులో భాగంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి తీసుకుంది. వీటి నుంచి రాష్ట్రంలోని మున్సిపల్, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తారు.

ఇందుకోసం రాష్ట్రంలోని మున్సిపల్, పంచాయతీల్లో మాస్టర్ ట్రైనీలకు శిక్షణ ఇచ్చారు. ఇక ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయడం, బీసీ జనాభా లెక్కింపు పూర్తిచేయడమే తడవుగా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలన్న ప్రణాళికతో ఎన్నికల సంఘం ఉంది. అయితే 2021 ఫిబ్రవరిలో పంచాయతీలకు, అదే సంవత్సరం మార్చిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారు. మరోవైపు ప్రస్తుతం రాష్ట్రంలో పాలకవర్గాల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు ఇప్పటికే బాధ్యతలు తీసుకున్నారు.

**రాష్ట్రంలో 1.20 లక్షల బ్యాలట్ బాక్సులు**

స్థానిక ఎన్నికలకు తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక నుంచి అదనంగా సుమారు లక్ష బ్యాలట్ బాక్సులు తెప్పించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం యోచిస్తుంది. గత ఎన్నికల సమయంలోనూ వివిధ రాష్ట్రాల నుంచి ఈ బాక్సులను తెప్పించారు. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం 1.20 లక్షల బ్యాలట్ బాక్సులు ఉన్నాయి. మున్సిపల్, పంచాయతీ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే అదనపు బాక్సులు అవసరమవుతాయని అధికారులు భావిస్తున్నారు.

# ప్రతి ఒక్క సమస్యను వీలైనంత త్వరలోనే పరిష్కరిస్తా

కష్టాల్లో ఉన్న వారికి తానున్నానంటూ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ భరోసా ఇస్తున్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో 87వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలపై పార్టీ కార్యాలయానికి తరలివచ్చిన సామాన్యులు, పార్టీ కార్యకర్తలను మంత్రి ఆప్యాయంగా పలకరించి వారి నుంచి వినతులు స్వీకరించారు. ఉదయం నుంచే టీడీపీ ఆఫీసు దగ్గర సందడి నెలకొంది. వివిధ జిల్లాల నుంచి సామాన్య ప్రజలు, రైతులు, టీడీపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మంత్రి నారా లోకేశ్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను ఓపికగా విన్నారు. స్వయంగా వారి నుంచి అర్జీలు తీసుకున్నారు. ఎవరికీ ఎలాంటి అన్యాయం జరగకుండా సమస్యలు పరిష్కరిస్తానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం సౌత్ కోస్ట్ రైల్వే ఏర్పాటు నేపథ్యంలో విజయవాడలోని లోకో పైలట్ల గాలా డిపోను తరలించకుండా విజయవాడలోనే కొనసాగించేలా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బంది మంత్రి నారా లోకేశ్?ను కలిసి విజ్ఞప్తి చేశారు. విజయవాడ బోర్డును కొండపల్లి నుంచి మోటమర్రికి పెంచడం వల్ల గత 17 ఏళ్లుగా విజయవాడలో ఉన్న సికింద్రాబాద్(గాలా) డిపో ఉనికి సందిగ్ధంలో పడిందని సుమారు 500 కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయనే విషయాన్ని మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు.



**సమస్యల పరిష్కారానికి కృషి:**

అదే విధంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న దినసరి వేతన ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ దినసరి ఉద్యోగుల కమిటీ ప్రతినిధులు మంత్రి నారా లోకేశ్?ను కోరారు. కోవిడ్ వల్ల నష్టపోయిన హైర్ బస్ యజమానుల బస్సులకు రీప్లేస్?మెంట్ కల్పించి ఆదుకోవాలని ఏపీ హైర్ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి లోకేశ్?ను కలిసి విజ్ఞప్తి చేశారు.

నంద్యాల జిల్లా మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో తమకు వంశపారంపర్యంగా సంక్రమించిన 2.63 ఎకరాల భూమిని శిరిగిరి చంద్రమౌళీశ్వర రెడ్డి ఆక్రమించారని కర్నూలు జిల్లా గుండంపాడుకు చెందిన ఎస్.చిన్న శివమ్మ ఫిర్యాదుచేశారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రజల నుంచి వచ్చిన ఈ వినతులన్నింటినీ మంత్రి నారా లోకేశ్ జాగ్రత్తగా పరిశీలించారు. ఏ ఒక్క అర్జీ బుట్టదాఖలు కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ స్పష్టమైన హామీ ఇచ్చారు.

# కూటమి ధీమా వెనుక కథేంటీ

**ఒంగోలు :** ఏపీలో ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైమ్ ఉంది. కానీ రాబోయే ఎన్నికలపై ఇప్పటి నుంచే చర్చ జరుగుతోంది. కూటమి లాంగ్ లీవ్ అంటున్న చంద్రబాబు, పవన్.. వైసీపీ మళ్లీ రాదు గాక రాదు అని తెగేసి చెప్తున్నారు. వచ్చే టర్మే కాదు..రాబోయే 30ఏళ్ల వరకు కూడా వైసీపీకి అవకాశమే ఇవ్వము అన్నట్లుగా చెప్పుకొస్తున్నారు. థర్టీ ఇయర్స్ స్థిరమైన నాయకత్వం ఉండేలా ప్లాన్ చేస్తున్నామని అంటున్నారు సీఎం చంద్రబాబు.ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత, అసహనం కలిసి వస్తాయని వైసీపీ దింపుడు కళ్లం ఆశ పెట్టుకుని కూర్చుందని..అది జరగదని క్లియర్ కట్‌గా చెప్పేస్తున్నారు టీడీపీ అధినేత. గత ఎన్నికల కంటే కూటమి..ఎస్పెషల్‌గా టీడీపీ మెరుగైన స్థానంలో ఉన్నట్లుగా చెప్పుకుంటున్నారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు చేసిన ఈ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చుట్టూ ఆసక్తికర చర్చ జరుగుతోందివైసీపీ మళ్లీ అధికారంలోకి రాదు. ఎలా పవర్‌లోకి వస్తారో చూస్తానంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రిపీటెడ్‌గా కామెంట్స్ చేస్తున్నారు. ఓ రకంగా వైసీపీకి ఛాలెంజ్ కూడా చేస్తున్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు కూడా సుత్తి లేకుండా సూటిగా చెప్పేస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందన్న ఆశలు వద్దు. మీకు ఆ ఛాన్స్ ఇవ్వం. అంత సీన్ కూడా లేదంటున్నారు.రాబోయే 30 ఏళ్ల పాటు స్థిరమైన నాయకత్వం ఉండేలా మాస్టర్ స్కెచ్ వేస్తున్నామని..అలా అయితే ఏపీ డెవలప్‌మెంట్ అన్‌స్టాపబుల్ అన్నట్లుగా పరుగులు పెడుతుందని చెప్తున్నారు. వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసం నుంచి కోలుకోవడానికే సమయం పడుతుందని..అలాంటిది ఏపీ మిగతా రాష్ట్రాలతో పోటీ పడేలా..దేశంలో అగ్రగామిగా నిలబడాలంటే..బలమైన, స్థిరమైన నాయకత్వం అవసరమని అంటున్నారుఅయితే ప్రభుత్వ వ్యతిరేకత మీదే వైసీపీ హోప్స్ పెట్టుకుందని ..కానీ అలా జరగనివ్వబోమని చెప్పడం ఇంట్రెస్టింగ్‌గా మారింది. బాబు ఇంత ఔట్ రైట్‌గా ఓ కామెంట్ చేయడం అంటే ఆశామాషీ కాదు. ఆయన థర్టీ




ఇయర్స్ ఇండస్ట్రీగా పాలిటిక్స్‌లో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన నాయకుడు. అలాంటి చంద్రబాబు తమ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత రాదు..రానివ్వమంటూ ధీమా వ్యక్తం చేయడం..ఇండైరెక్ట్‌గా ఫ్యాన్ పార్టీని ఛాలెంజ్ చేయడం పొలిటికల్ హాట్ టాపిక్‌గా మారిందఇంతకు బాబు ధైర్యం వెనుకున్న రహస్యం ఏంటన్నదే డిబేట్ పాయింట్ అవుతుంది. అధికారంలో ఉండి..పైగా ఇంకో మూడేళ్ల పాలన మిగిలి ఉండగానే..వైసీపీ ఎత్తులను పసిగట్టడం ఒక ఎత్తు అయితే..వైసీపీ పెట్టుకున్న ఆశలు అడిఆశలు అవుతాయని చెప్పడం మరో ఎత్తు. అయితే బాబు ఇంత కాన్ఫిడెంట్‌గా ఉండటానికి రీజనేంటి అన్నదే చర్చకు దారితీస్తోంది.నిజానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బాబు..చాలా జాగ్రత్త పడుతున్నారు. ఎక్కడా ప్రజా వ్యతిరేకత రాకుండా..ప్రతీ విషయంలో కేర్ తీసుకుంటున్నారు. ఎమ్మెల్యేల పనితీరు అయినా..అభివృద్ధి విషయంలో అయినా..సంక్షేమ పథకాలు అమలులో అయినా..రాజకీయ విమర్శల్లో కూడా ఎక్కడా చిన్న మిస్టేక్ జరగకుండా ఆచితూచి అడుగులు వేస్తున్నారు.ప్రజా వ్యతిరేకత రాకుండా ప్లాన్ చేసుకోవడం ఒక ఎత్తు అయితే..ఎప్పటికప్పుడు ప్రజలు కూటమి ప్రభుత్వం గురించి ఏమనుకుంటున్నారు? ఏ విషయంలో అసంతృప్తిగా ఉన్నారని పబ్లిక్ పల్స్ తెలుసుకుంటున్నారు. పైగా సంక్షేమ పథకాల విషయంలో ఇచ్చిన మాట ప్రకారం ఒకదాని తర్వాత మరో హామీని అమలు చేసుకుంటూ వస్తున్నారు.ఇప్పటికే కీలక పథకాలన్నింటిని గ్రౌండ్ చేశారు. మిగిలిన చిన్న చితక హామీలేమైనా ఉంటే ఎన్నికల నాటికి అవి కూడా ఇంప్లిమెంట్ చేసే ఆలోచనలో ఉన్నారట. ఈ అన్ని విషయాలపై బేరీజు వేసుకుని..క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకున్నాకే చంద్రబాబు భరోసా పెరిగిందన్న టాక్ వినిపిస్తోంది. ఏదైనా వైసీపీని టార్గెట్ చేస్తూ టీడీపీ అధినేత చేసిన వ్యాఖ్యలు అయితే ఏపీ పాలిటిక్స్‌లో ఇంట్రెస్టింగ్ డిస్కషన్‌కు దారితీశాయి.

## ఎలక్ట్రానిక్ బస్సుల వినియోగం పెంచాలి

-మొదటిపేజీ తరువాయి

నిర్మాణంపై సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...“రాష్ట్రంలో రహదారుల నిర్వహణ పటిష్టంగా ఉండాలి. మొత్తంగా 45,433 కిలోమీటర్ల మేర రోడ్లు ఉంటే... వాటిల్లో ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేయాల్సి ఉంది. ప్రజలకు రోడ్ల వల్ల ఇబ్బంది లేకుండా చూడాలి. రోడ్ల నిర్వహణ అనేది నిరంతర ప్రక్రియగా చేపట్టాలి. ఎక్కడైనా రోడ్లకు గుంతలు పడితే... వాటినే వెంటనే సరిదిద్దితే ఇక ఇబ్బందులు ఉండవు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలాంటి పద్దతులను అవలంబిస్తున్నారనే అంశాన్ని అధ్యయనం చేయాలి. ఆర్ అండ్ బీ రహదారుల మెయింటెనెన్స్ కోసం నిధుల కొరత లేకుండా చూడాలి. వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి దాని ఆధారంగా రహదారుల నిర్మాణం జరగాలి. రహదారి నిర్వహణకు ప్రామాణికతను నిర్దేశించాలి. స్థానికంగా భౌగోళిక పరిస్థితులు, వాతావరణం అంశాలను పరిగణనలోకి తీసుకుని రోడ్ల నిర్వహణలో చర్యలు చేపట్టాలి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, బ్లాక్ కాటన్ సాయిల్ ఉన్న చోట హైబ్రీడ్ మోడల్ లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్ల నిర్మాణం చేపడితే బాగుంటుంది. కాలువలు ఉన్న 570 కిలోమీటర్ల మేర రహదారులు పదే పదే ధ్వంసం అవుతున్నాయి. ఇలాంటి ప్రాంతాల్లో ఏ మెటీరియల్‌తో రోడ్ల నిర్మాణం జరిగితే బాగుంటుందనేది ఆలోచన చేయాలి. దీనిపై యూనివర్శిటీల్లో అధ్యయనం చేయిస్తే కొత్త ఆవిష్కరణలు వస్తాయి. గోదావరి పుష్కరాలను దష్టిలో పెట్టుకుని గోదావరి, కష్ణా, గుంటూరు జిల్లాల్లో రోడ్ల మరమ్మతులు చేపట్టండి. గోదావరి జిల్లాలు, కష్ణా, గుంటూరు జిల్లాల్లో మొత్తంగా 471 గ్రామాల్లో రోడ్లను మరమ్మత్తులు చేపట్టాలి. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రోడ్ల అభివద్ధి అనేది అన్ని ప్రాంతాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా పనులు చేపట్టాలి. పుష్కరాలకు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో రూ.400 కోట్లతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివద్ధి చేయాలి. దీని కోసం సాస్కి నిధులను వినియోగించుకోవాలి. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు ఇవ్వాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని’ అని సీఎం సూచించారు. ‘అతి తక్కువ వ్యయంతో ప్రజా రవాణా అందుబాటులోకి రావాలి. దీనికి ఈవీ బస్సుల వినియోగం సరైన మార్గం. క్లీన్ ఫ్యూయెల్ వినియోగం ఎక్కువ జరిగితే ఖర్చు తగ్గుతుంది. ఫలితాలు ప్రజలకు అందుతాయి. సోలార్ పవర్ ను సమర్థంగా నిర్వహించడం ద్వారా విద్యుత్ కొనుగోలు ధరను సుమారు రూ.1 మేర తగ్గించ గలిగాం. కాస్ట్ ఆప్టిమైజేషన్ ఆఫ్ ఫ్యూయల్ విధానంపై దష్టి సారిస్తే తక్కువ ఖర్చు.. ఎక్కువ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ఈవీ బస్సులకు కిలోమీటరుకు రూ.72 వ్యయం అవుతోంది. వివిధ మోడళ్లను అధ్యయనం చేసి అతి తక్కువ వ్యయంతో ఈవీలను ఆపరేట్ చేయాలి. ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ స్టాండర్డైజేషన్ లాంటి అంశాలను పరిశీలించాలి. అన్నీ కేటగిరీల్లోనూ ఏసీ ఈవీ బస్సులే ఉండాలి. ఈ సైకిళ్ల వినియోగం మరింతగా పెంచేలా ప్రమోట్ చేయాలి. ఈ--సైకిళ్లు మాస్ ట్రాన్ పోర్టుగా మారేంతగా ప్రజలకు అవగాహన కల్పించాలని‘ సీఎం స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం, జాతీయ రహదారుల సంస్థ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రిక్రూట్మెంట్ బోర్డు ద్వారానే జోనళ్ల పోస్టుల భర్తీ

-మొదటిపేజీ తరువాయి

అమల్లోనికి వస్తుందని చెప్పారు. జీరో వెకెన్సీ కింద పోస్టుల భర్తీని ఎప్పటికప్పుడు చేబడుతున్నందున కొత్త నిర్ణయం ద్వారా త్వరితగతిన నియామకాలు పూర్తవుతాయని, పాదదర్శకత మరింత పెరుగుతుందని మంత్రి వేడిక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. స్టాఫ్ నర్సులు, రేడియోగ్రాఫర్స్, ఫార్మసీ అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్, స్టాటిస్టికల్ ఆఫీసర్, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్లు, మెడికల్ రికార్డు టెక్నిషియన్ పోస్టుల భర్తీ జోనళ్ల వారీగా ప్రస్తుతం జరుగుతోంది. జోన్--1, జోన్--2, జోన్--3, జోన్ --4 కింద విశాఖ రాజమహేంద్రవరం, గుంటూరు, కడపలోని కార్యాలయాల కేంద్రంగా సదరు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడుతున్నాయి. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ ఎంపిక జాబితా ఖరారు, కౌన్సెలింగ్ పోస్టింగు ఉత్తర్వుల జారీ ప్రాంతీయ కార్యాలయాల ద్వారానే జరుగుతోంది. ఈ క్రమంలో పోస్టుల భర్తీ తీరుపై పలు సందర్భాల్లో విమర్శలు వస్తున్నాయి. ఈ మధ్యన రాజమహేంద్రవరం జోనల్ కార్యాలయం ద్వారా 310 వరకు నర్సుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా 12,000 వరకు దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల్లో పేర్కొన్న అర్హతలు, సీనియార్టీ, ఇతర వివరాలను నిశితంగా పరిశీలించేందుకు 3 నెలల వరకు సమయం పట్టింది.. ఇలా పోస్టుల సంఖ్య అనుసరించి వచ్చే దరఖాస్తుల ప్రకారం ఎంపిక జాబితా ప్రకటించేందుకు ఎక్కువ సమయం పడుతోంది. ఈ జోనళ్ల కార్యాలయంలో రికార్డు అసిస్టెంటు నుంచి సూపర్నెంటెండెంట్ల వరకు కలిపి సగటున 15 మంది వరకు ఉంటున్నారు. రిక్రూట్మెంటు బోర్డులో దరఖాస్తుల పరిశీలన దగ్గర నుంచి ఎంపికచేసిన వారి జాబితా ఖరారు వరకు తీసుకోవాల్సిన చర్యలపై బోర్డులో స్పష్టమైన విధానం అమల్లో ఉంది. ఈ బోర్డు ద్వారా రాష్ట్ర సాయి నియామకాలు (మెడికల్ ఆఫీసర్లు, అసిస్టెంటు ప్రొఫెసరు, సైక్రియాటిస్టులు, ఇతర పోస్టులు) జరుగుతున్నాయి. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఆయుష్ హెచ్ ఓ డీ కార్యాలయాల నుంచి ఇండెంట్ల ఆధారంగా రిక్రూటుమెంట్ బోర్డు నోటిఫికేషన్లు జారీచేసి, సదరు పోస్టుల ఎంపిక జాబితా ఖరారు వరకు చర్యలు తీసుకుంటోంది. తాజాగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పరిధిలోని 482 వైద్యుల నియామకాలు ఇదే విధంగా జరిగాయి. సరిగ్గా అదే విధానాన్ని జోనళ్ల స్థాయి పోస్టుల భర్తీలోనూ అనుసరించేలా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ రిక్రూటుమెంటు బోర్డు ద్వారా గత 2024 జూన్ నుంచి మార్చి, 31 2026 వరకు 2,310 నియామకాలు జరిగాయి. త్వరలో బోధనాసుపత్రుల్లో 317 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీ జరగబోతుందన్నారు.

## విశాఖ టూ మావిగన్

**శ్రీకాకుళం :** రాజధానుల విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక స్టాండ్ అంటూ లేకుండా పోతోంది. మొన్నటి వరకు మూడు రాజధానులు అన్న జగన్మోహన్ రెడ్డి మావిగన్ ప్రతిపాదన తీసుకొచ్చారు. మచిలీపట్నం- విజయవాడ- గుంటూరును కలుపుతూ మావిగన్ రాజధాని ఏర్పాటు చేయాలని ప్రత్యామ్నాయం సూచించారు. దాదాపు అమరావతి రాజధానికి దగ్గరగానే ఆయన సూచనలు ఉన్నాయి. కానీ ఇన్ని పరిణామాలు జరిగిన తర్వాత జగన్మోహన్ రెడ్డి ఈ మాట చెప్పడమే విమర్శలకు తావిస్తోంది. చంద్రబాబు అమరావతి ప్రతిపాదన చేసినప్పుడే ఈ మావిగన్ సూచించి ఉంటే బాగుండేది. పోనీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానులు అనేకంటే.. ఈ మావిగన్ ప్రతిపాదన చేసి ఉంటే బాగుండేది. కానీ ఇప్పుడు ఆ ప్రతిపాదన చేస్తుండడం మాత్రం ఇబ్బందికరంగా మారింది. అనవసరంగా ఆయన టార్గెట్ అవుతూ వస్తున్నారు.ఒకవైపు మావిగన్ ప్రతిపాదన చేయగా.. ఇంకోవైపు ధర్మాన లాంటి సీనియర్ నేత వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ అన్యాయం గురించి ప్రశ్నిస్తున్నారు. నిన్నటి వరకు ఇదే ధర్మాన మేధావి ఉత్తరాంధ్రకు రాజధాని ప్రకటించడాన్ని హర్షించారు. విశాఖ పాలన రాజధానిని ఆహ్వానించారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో ఊరువాడ ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు ఆయన జగన్మోహన్ రెడ్డిని ఏం అనడం లేదు. ఆది నుంచి చంద్రబాబు స్టాండ్ అమరావతి. ఆయన మాట మార్చలేదు. కానీ మూడు రాజధానుల్లో భాగంగా విశాఖను పాలన రాజధాని చేస్తానన్నారు జగన్. దానిని విస్తృతంగా ప్రచారం చేశారు ధర్మాన. 2024 ఎన్నికలకు ముందు ఈ సీనియర్ నేత తన సొంత నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో దీనిపైనే డిబేట్ పెట్టారు. ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు జగన్ మూడు రాజధానుల నుంచి మావిగన్ వైపు వెళ్తే దాని గురించి పట్టించుకోవడం లేదు.ప్రస్తుతం ఉత్తరాంధ్రకు అన్యాయం జరిగింది అంటే అది జగన్మోహన్ రెడ్డి చేసినట్టే. జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్రలోని విశాఖను పాలనా రాజధానిగా ప్రకటించారు. దానిని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు ధర్మాన. ఇప్పుడు అదే జగన్ విశాఖ కాదు మావిగన్ అంటున్నాడు. కానీ ధర్మాన జగన్మోహన్ రెడ్డిని విడిచిపెట్టి చంద్రబాబును టార్గెట్ చేస్తున్నారు. ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ వెనుకబడిన ప్రాంతమని.. విభజన చట్టమే చెప్పిందని.. 80 ఏళ్ల వయసులో కూడా ఉత్తరాంధ్ర ప్రజలు పొట్ట చేత పట్టుకుని వలస వెళ్తున్నారని.. రాయలసీమ బిడ్డగా ఉండి ఆ ప్రాంత అభివృద్ధికి చంద్రబాబు ఏం చేశారని నిలదీస్తున్నారు ధర్మాన. కానీ విశాఖ పాలన రాజధానిగా ప్రకటించి.. దాని నుంచి పక్కకు తప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డిని మాత్రం ఏమీ అనడం లేదు. అందుకే ధర్మాన అపరమేధావి అయ్యారు. శ్రీకాకుళం జిల్లా ప్రజలు నమ్మలేని స్థితికి చేరుకున్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**సిపిఐ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమండ్**




**బనగానపల్లె ఎప్రిల్ = 8 ప్రజాజ్యోతి ప్రతినిది యస్.భాస్కర్** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 10 నుండి 12వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని బనగానపల్లె మండలం ఫతేనగర్ గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో కలిసి వాల్పోస్టర్లు విడుదల చేయడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి శివయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి సంజీవులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ పేద కూలీలకు చిన్న సన్నకారు రైతులకు అండగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసింది దాని స్థానంలో ఎలాంటి హక్కులు లేనట్టి విబిజి రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టింది గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇప్పటివరకు హక్కుగా పొందుతున్న ఉపాధిని పేదలు కోల్పోయే పరిస్థితులు దాపురించాయి గతంలో కేంద్రం 90 శాతం నిధులు కేటాయిస్తుండగా 10 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించేది నేడు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం ఖర్చు భరించాల్సి ఉన్నందున అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చేతులెత్తేసె ప్రమాదం ఉన్నది కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ వారి ఆస్తులు పెంచుతూ మరో వైపు చట్టాలు మార్చి పేదల కడుపు కొట్టడానికి పూనుకున్నది ఐదేళ్లకొకసారి ప్రభుత్వాలు మారిన గ్రామీణ ప్రజల బాధలు తగ్గడం లేదు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులు అమలు గురించి ఉపన్యాసాలు తప్ప అమలు గురించి ఆలోచించడం లేదు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తీయడమంటేనే గాంధీజీ అంటేనే ఏ భావన ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలి గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ఎంత కష్టమైనావో ఆ పథకంలో క్షేత్రస్థాయి పరిచయం ఉన్న వారికైనా తెలుస్తుంది గ్రామీణ ప్రాంత శ్రామికుల్లో 50 శాతానికి పైగా ఉపాధి హామీ పనులకు వస్తున్నారంటే వ్యవసాయ రంగం ఎంత తీవ్రమైన సంక్షోభంలో ఉందో అర్థం చేసుకోవచ్చు 2014లో మోడీ కేంద్రంలో అధికారం చేపట్టిన వాటి నుండి ఏటికేడాది ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించడంలో కోత పెడుతూ వచ్చారు పనులు చేసి మూడు నెలలు అవుతున్న ఉపాధి హామీ కార్మికులకు సరైన రీతిలో వారికి డబ్బులు అందడం లేదు కొత్త చట్టంలో 125 పరిధిలో కల్పిస్తామని పేర్కొనడం డాంబికాలు పలికిన రోజు వారి వేతనం 270 నుంచి 240 తగ్గించడం పుండు మీద కారం చల్లి భ్రమలు కల్పించడమే కావున దేశంలో మొట్టమొదట ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిన బండ్లపల్లి గ్రామం వరకు జరిగే పాదయాత్రలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ గారు రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య గారు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ గారు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ గారు భారతీయ కేతు మజ్దూర్ యూనియన్ గుల్జార్ సింగ్ గోరియా గారు జాతీయ కార్యదర్శి యస్ నిర్మల ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులుఅధ్యక్ష కార్యదర్శులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ సిహెచ్ కోటేశ్వరావు గారు ఆవుల శేఖర్ పాల్గొంటారు కావున బనగానపల్లె మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్ర జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ గ్రామం క్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఏలేశ్వరమ్మ ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు

## ఐటీశాఖమంత్రి నారాలోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసినఎమ్మెల్యేఎంజీఆర్.




**ప్రజాజ్యోతిరిపోర్టర్ :-యం.నరేష్.** పాతపట్నం అభివృద్ధికి విద్యా,మౌలిక సదుపాయాలపై ఎమ్మెల్యే ఎంజీఆర్ దృష్టి.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు .నియోజకవర్గంలోని విద్యా, మౌలిక వసతుల అభివృద్ధిపై ఎమ్మెల్యే పలు ముఖ్యమైన ప్రతిపాదనలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.కొత్తూరు మండలం అభలాసింగి గిరిజన గ్రామం పాఠశాలకి నూతన భవనం ఏర్పాటు చేయాలని కోరారు.పాతపట్నం మండలంలోని చాకిపల్లి,గంగువాడ మరియు పలు గ్రామాలలో శిధిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలకు నూతన భవనాలు మంజూరు చేయాలని కోరారు.కొత్తూరు మండలం నివగాం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం, మరియు కొత్తూరు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఎల్.ఎన్.పేట మండలం శ్యామలాపురం గ్రామంలోని గ్రంథాలయాన్ని శాఖ గ్రంధాలయంగా అప్గ్రేడ్ చేయాలని మంత్రి గారిని కోరారు.ఈ అంశాలపై మంత్రి నారాలోకేష్ సాను కూలంగాస్పందించారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన భూమా జగత్ విఖ్యత్ రెడ్డి



**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 8 ప్రజాజ్యోతి ప్రతినిది జి.మదుసుదన్ రెడ్డి** ఆళ్లగడ్డ మండలం జి.జమ్ములదిన్నె గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గడికేసరి చిన్న ఈశ్వరయ్య కుమారుడి వివాహానికి జమ్ములదిన్నె గ్రామంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి ఈ కార్యక్రమంలో భూమా అబిమానులు టిడిపి నాయకులు పాల్గోన్నారు

## చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల సమస్యను లోకేష్ దృష్టికి తీసుకెళ్లిన టీడీపీ నేత జీవీ సుబ్బారెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)** బద్వేల్ మున్సిపాలిటీకి చెందిన టిడిపి నేత జీవీ సుబ్బారెడ్డి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. చాలాకాలంగా పరిష్కారం కానీ చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల సమస్యను ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల పోయిందని, దానికి పరిహారంగా 24 లక్షల డబ్బులు వచ్చిందన్నారు. కొత్తగా స్కూల్ నిర్మాణం కోసం 50 సెంట్లు స్థల సేకరణ కూడా జరిగిందని, అయితే తర్వాత స్కూల్ నిర్మాణానికి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని జీవీ సుబ్బారెడ్డి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. కొత్త పాఠశాల నిర్మాణం కోసం కోటి రూపాయల నిధులు అవసరమని, అందుకోసం అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలంటూ ఆయన కోరారు. సానుకూలంగా స్పందించిన లోకేష్ వెంటనే స్కూల్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు జీవీ సుబ్బారెడ్డి తెలిపారు. పిల్లలు పడుతున్న ఇబ్బందులను, స్కూల్ స్థితిగతులను తన దృష్టికి తెచ్చిన జీవీ సుబ్బారెడ్డిని లోకేష్ ఈ సందర్భంగా అభినందించారు. బద్వేల్లో రాజకీయ పరిస్థితులు తనకు తెలుసని త్వరలోనే సముచిత నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా లోకేష్ అన్నారని జీవీ సుబ్బారెడ్డి తెలిపారు.

## బనగానపల్లె లో గ్యాస్ మంటలు ఏజెన్సీ అక్రమ వసూళ్ల



**బనగానపల్లె ఎప్రిల్ = 8 ప్రజాజ్యోతి ప్రతినిది యస్.భాస్కర్** బనగానపల్లెలో 'గ్యాస్' మంటలు.. ఏజెన్సీ అక్రమ వసూళ్లు! బనగానపల్లెలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాకంపై వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొబైల్‌కు 'డెలివరీ' మెసేజ్‌లు వస్తున్నా సిలిండర్లు ఇవ్వకుండా సతాయిస్తున్నారని ఏజెన్సీ వద్ద వాగ్వాదానికి దిగారు. సిలిండర్లను పక్కదారి పట్టిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఒకవేళ గ్యాస్ డెలివరీ చేసినా, ఏజెన్సీ వాళ్లు పట్టణంలోనే అదనంగా సుమారు 100 రూపాయలు డిమాండ్ చేస్తున్నారని వాపోయారు. "ఈ అదనపు వంద రూపాయలు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి?" అని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న బాలాజీ ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అనారోగ్యంతో ఉన్న టీడీపీ సీనియర్ నాయకుడు అణిగి చంద్రయ్యను పరామర్శించిన ఎండి జమాల్ ఖాన్



**చింతూరు, ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కుమ్మూరు గ్రామ వాస్తవ్యులు మరియు సొసైటీ సహకార బ్యాంకు సభ్యులు అణిగి చంద్రయ్య అనారోగ్యానికి గురికావడంతో, చింతూరు మండల టీడీపీ అధ్యక్షులు మరియు జెకెసి ట్రస్ట్ చైర్మన్ ఎండి జమాల్ ఖాన్ బుధవారం వారిని పరామర్శించారు.చంద్రయ్య ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ప్రస్తుతం భద్రాచలంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో జమాల్ ఖాన్ స్వయంగా ఆసుపత్రికి వెళ్లి చంద్రయ్యను పలకరించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి, అందుతున్న చికిత్స వివరాలను మరియు ప్రస్తుత ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

**ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ:**

చంద్రయ్య గారు పార్టీకి ఎంతో సేవలందించిన సీనియర్ నాయకులు. ఆయన అనారోగ్యం బాధాకరం. కుటుంబ సభ్యులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ధైర్యమే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుంది. పార్టీ పరంగా, వ్యక్తిగతంగా మేము ఎల్లవేళలా మీకు అండగా ఉంటాము చంద్రయ్య గారు త్వరగా కోలుకోవాలని తాను ఆ అల్లాను ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పరామర్శలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు పాల్గొన్నారు.

## ఏపీలో త్వరలో స్లీపర్ బస్సుల రద్దు!



**బనగానపల్లె ఎప్రిల్ = 8 ప్రజాజ్యోతి ప్రతినిది యస్.భాస్కర్** స్లీపర్ బస్సులను భవిష్యత్తులో రద్దు చేస్తామని తెలిపిన రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి 300 కి.మీ., అంతకంటే ఎక్కువ దూరం ప్రయాణించే ప్రైవేటు బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లు ఉండాలని స్పష్టం చేసిన మంత్రి డ్రైవర్ల పనితీరును పరిశీలించటానికి ఆధారిత సీసీ కెమెరాలు ఉండాలని ఆదేశన్ల

## ఒకేసారి రెండు పిడుగులు



**మెలియాపుట్టి (ప్రతినిది ) ప్రజా జ్యోతి ఏప్రిల్ 08** మెలియాపుట్టి మండలం,రాజపురం గ్రామం సమీపంలో కొబ్బరి చెట్ల దగ్గర బుధవారం ఒక్కసారిగా రెండు పిడుగులు పడ్డాయి. భారీ శబ్దం రావడంతో గ్రామస్తులు ఒకసారిగా ఉలిక్కిపడ్డారు. నాలుగు కొబ్బరి చెట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి కానీ ఎవ్వరికి ఇటువంటి జరగపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం పై వైసీపీ శ్రేణుల దాడిని ఖండించిన టిడిపి యువనేత రితేష్ రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జరిపిన దాడిని బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాపై ఇటువంటి భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్య అని, ఇది గూండాగిరీకి పరాకాష్ట అని మండిపడ్డారు. వాస్తవాలను ధైర్యంగా ప్రజల ముందుకు తీసుకెళ్తున్న పత్రికా సంస్థల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం అప్రజాస్వామికమని ఆయన ధ్వజమెత్తారు. వైసీపీ నాయకులు తమ తప్పులను ఎత్తిచూపుతున్నారనే కక్షతో మీడియాపై దాడులకు తెగబడటం వారి అణచివేత ధోరణికి నిదర్శనమని రితేష్ రెడ్డి గారు విమర్శించారు. అధికారం కోల్పోయినా వారిలో అహంకారం తగ్గలేదని, ఇటువంటి ఘటనలు రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు వంటివని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ దాడిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ ఇతర మంత్రులు తీవ్రంగా ఖండించారని, మీడియా స్వేచ్ఛను హరించే ఏ శక్తినైనా కూటమి ప్రభుత్వం సహించబోదని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, మీడియా కార్యాలయాల పై దాడులకు ప్రేరేపించిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని రితేష్ రెడ్డి డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులకు మరియు సంస్థలకు పూర్తి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, బాధితులైన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సిబ్బందికి తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే ఇటువంటి చర్యలకు పాల్పడే వారు రాజకీయాలకు అనర్హులని ఆయన ఘాటుగా హెచ్చరించారు.

## శ్రీ మహాయోగి లక్ష్మమ్మ అవ్వ దేవాలయ నిర్మాణానికి విరాళం

**రూ. 11,000/- విరాళం ఇచ్చిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్**



**హోళగుంద, ఏప్రిల్ 8,ప్రజా జ్యోతి న్యూస్ -** మండల పరిధిలోని చిన్నహ్యేట గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ ఆదోని మహాయోగి లక్ష్మమ్మ అవ్వ దేవాలయ నిర్మాణానికి తన వంతు సాయంగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబిజి గోవింద్ ఆలయ నిర్మాణ పనుల నిమిత్తం రూ. 11,000/- నగదును ఆలయ కమిటీకి అందజేశారు.ఈ సందర్భంగా గోవింద్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సుఖ శాంతులలో ఆధ్యాత్మికత కీలక పాత్ర పోషిస్తుందనీ,లక్ష్మమ్మ అవ్వ ఆలయ నిర్మాణంలో తన వంతు భాగస్వామ్యం ఉండటం సంతోషంగా ఉందని అన్నారు.గ్రామంలో ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చి సహాయం చేసిన గోవింద్ గౌడ్ ను గ్రామ ప్రజలు, నాయకులు సాదరంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో చిన్నహ్యేట మాజీ ఎంపీటీసీ తాయన్న,యరప్ప,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల బలోపేతానికిదిశానిర్దేశం!..

**బాలలహక్కులకమీషన్ సభ్యులతో!..**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశం!..**

**వి.ఆర్.పురం,(అమరావతి)ఏప్రిల్ 8(ప్రజాజ్యోతి ప్రతినిధి)** బాలల హక్కుల పరిరక్షణ అభివృద్ధి అంశాలపై రాష్ట్రప్రభుత్వం మరింత దృష్టిసారించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.బాలల హక్కుల కమీషన్ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలసిన సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను, బాలలకు స్నేహపూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కమీషన్ అద్భుతమైన ప్రతిభతో పని చేయాలని సూచించారు.బాలల హక్కుల రక్షణతోపాటు వారిసమగ్ర అభివృద్ధికి ప్రతిక్షణం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నతాజా బాలలసంక్షేమ కార్యక్రమాలను





ముఖ్యమంత్రి వివరించారు.ఈ కార్యక్రమాలపై కమీషన్ సభ్యులు తమ అభిప్రాయాలు వ్యక్తంచేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా బాలల హక్కుల సంరక్షణకు మరింతశ్రద్ధ అవసరమని అభిప్రాయ పడ్డారు.బాలల సంక్షేమాన్ని బలోపేతం చేసేదిశగా ప్రభుత్వం,కమీషన్ కలిసి పని చేయాలని ఇద్దరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సమావేశం ద్వారా బాలల హక్కుల పరిరక్షణకు కొత్తదిశ,ఉత్సాహం లభించినట్లు అధికారులు తెలిపారు.

## "అంగవైకల్యం అడ్డు కాదు

**ప్రోత్సాహం ఉంటే ప్రతిభ రాష్ట్ర స్థాయికి"**



**నంద్యాల ఎప్రిల్. = 8 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** నంద్యాల జిల్లా అయ్యలూరులోని యస్ వి ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ కు చెందిన బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి పీ. భరత్ కుమార్ డ్రాగన్ బోట్ మరియు కయాకింగ్ క్రీడలో ప్రతిభ చూపుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభా కనబరిచిన పి.భరత్ కుమార్ కు ఏప్రిల్ 11, 12 లో జరుగు తేదీలలో విజయవాడ నగరంలో జరిగే డ్రాగన్ బోట్ మరియు కయాకింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. శారీరక అంగవైకల్యం ఉన్నప్పటికీ క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయ మని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా కళాశాల ఎం.డి. దినేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ వై. హరిప్రసాద్ రెడ్డి, ఎచ్ యస్ శ్రీ నరసింహరావు, పీ.డి. విల్సన్ కుమార్ భరత్ కుమార్ ను అభినందిస్తూ, "అంగవైకల్యం అడ్డు కాదు సరైన ప్రోత్సాహం ఉంటే ప్రతిభ ఎక్కడికైనా చేరుతుంది" అని పేర్కొన్నారు. భరత్ కుమార్ రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## మంత్రి పేరో, మా ఫోటోలో చూపిస్తే నమ్మకండి

**ఉద్యోగాల పేరుతో ప్రలోభ పెడితే పోలీసులకు పట్టించండి**

**కోర్టు ఉద్యోగాల నియామకాల్లో పైరవీలకు తావులేదు**

**కోర్టు ఉద్యోగాల పేరుతో ఎవరైనా మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హెచ్చరిక**



**నంద్యాల ఏప్రిల్ =8 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్ భాస్కర్** నంద్యాల... రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి ఆదేశాల మేరకు, బుధవారం నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 96 నూతన కోర్టులను మంజూరు చేశారని . ఇందులో భాగంగా నంద్యాల జిల్లాకు 4 కోర్టులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కోర్టుల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1734 పోస్టులను ప్రభుత్వం విడుదల చేసిందని . ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన, ప్రభుత్వ నియమ నిబంధనలు మరియు రోస్టర్ విధానం అనుసరించి అత్యంత పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ ఉద్యోగాల పేరుతో కొందరు మధ్యవర్తులు లేదా దళారులు అమాయక యువతను మోసం చేసే అవకాశం ఉందని . మంత్రి ఫరూక్ గారి పేరు గాని, నా పేరు (ఫిరోజ్), ఫయాజ్ లేదా మా కుటుంబ సభ్యుల పేర్లు చెప్పి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే నమ్మకండి. మాతో దిగిన ఫోటోలను చూపించి, ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికే ప్రలోభాలకు గురికావద్దు అని ఫిరోజ్ స్పష్టం చేశారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడినా లేదా ఉద్యోగాల పేరుతో డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. తప్పుడు మార్గాల్లో ఉద్యోగాలు వస్తాయని ఆశపడి నిరుద్యోగులు తమ జీవితాలను పాడు చేసుకోవద్దని తెలిపారు.

## ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై వైసీపీ శ్రేణుల దాడిని తీవ్రంగా ఖండించిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ఎప్రిల్ = 8 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** నంద్యాల.... ఆంధ్రజ్యోతి దినపత్రిక కార్యాలయాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మూకలు చేస్తున్న దాడులను తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న వాస్తవాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజల ముందు ఉంచడంలో ఆంధ్రజ్యోతి ఎడిటర్ ఆర్కే (రాధాకృష్ణ) ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విషయంలో జరుగుతున్న పరిణామాలను వాస్తవాలను పత్రికా ముఖంగా వెల్లడించడం పట్ల ఓర్వలేక వైసీపీ నేతలు ఈ దాడులకు తెగబడటం దుర్మార్గమన్నారు. పత్రికా స్వేచ్ఛను హరించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటిదని ఆయన విమర్శించారు. నిజాలు బయటపడుతుంటే తట్టుకోలేక భౌతిక దాడులకు దిగడం వైసీపీ నైజమని



మండిపడ్డారు. రాజధాని అమరావతిపై నిజాలు చెప్పినందుకు కార్యాలయాలపై దాడి చేయడం సమంజసం కాదని, ఇలాంటి పిరికిపంద చర్యలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. పత్రికా సంస్థలపై, జర్నలిస్టులపై జరుగుతున్న ఇటువంటి దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిరోజ్ డిమాండ్ చేశారు.

## మిడుతూరులో తహసీల్దార్ కార్యాలయంపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**రీ-సర్వే పనులపై కలెక్టర్ సమీక్ష**

**పీజీఆర్ఎస్ ఫిర్యాదుల త్వరిత పరిష్కారానికి ఆదేశాలు**

**కార్యాలయాల్లో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి**

**నంద్యాల, ఏప్రిల్ = 8 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** మిడుతూరు మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవలు పారదర్శకంగా, వేగవంతంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా రీ-సర్వే ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ఫేజ్-3, ఫేజ్-4 కింద ఎన్ని గ్రామాల్లో సర్వే పూర్తయిందో అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రీ-సర్వే పనులు నిర్ణీత కాల వ్యవధిలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అనంతరం గ్రామపంచాయతీ



పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు సరిగా లేవని గ్రామ ప్రజలు చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్, సంబంధిత ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సమస్యలు గుర్తించిన వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## విద్యార్థినిలకు రక్షణ కల్పించలేని వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**అక్రమ వసూళ్లతో ధనమే ధ్యేయంగా విద్యాశాఖాధికారులు**

**వెంకటేశ్వర విద్యా మందిర్ పాఠశాలపై చర్యలేవి? విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణమే పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి**

**నంద్యాల ఎప్రిల్ = 8 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీలి నంద్యాల పట్టణంలోని వెంకటేశ్వర విద్యా మందిర్ పాఠశాలలో విద్యార్థిని పట్ల తోటి విద్యార్థుల అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు మానసిక వేధింపులకు గురి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. సంఘటన జరిగిన వెంటనే విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన పాఠశాల యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో తోటి విద్యార్థినులు తమకు పాఠశాలలో రక్షణ లేదని తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ తెలిపారు. బుధవారం నాడు ఎస్ఎండి రఫీ పత్రికా ప్రకటన విడుదల చేశారు . ఈ సందర్భంగా పి. డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం డి రఫీ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర విద్యా మందిర్ పాఠశాలలో కరస్పాండెంట్ వెంకటరమణ పోక్సో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అరకొర వసతులతో నిర్వహిస్తున్న వెంకటేశ్వర విద్యా మందిర్ పాఠశాల యాజమాన్యం విద్యార్థినులకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. తక్షణమే వెంకటేశ్వర విద్యా మందిర్ పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లాలో విద్యాశాఖ అధికారులు ధనమే ధ్యేయంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతూ



పాఠశాలలకు సరైన అనుమతులు లేకున్నా పాఠశాలలో అసభ్య సంఘటనలు జరిగినకూడా నేటికీ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం సరైనది కాదని అన్నారు. నంద్యాల జిల్లాలో ఎంఈఓ, డీఈఓ లకు పెద్ద మొత్తంలో పాఠశాల నుండి మామూలు అందుతున్నాయని అన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు తక్షణమే స్పందించి నంద్యాల జిల్లాలోని విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లేనిపక్షంలో పాఠశాల ఎదుట ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

## చోరీకి గురైన సెల్ఫోన్లను రికవరీ!..

ఎస్సై ఎస్.కె. సాదిక్!..




**వి.ఆర్.పురం,ఏప్రిల్8(ప్రజాజ్యోతి ప్రతినిధి)**పోలవరం జిల్లా కూనవరం, వరరామచంద్రపురం, రెండుమండలాలలో అనేకమంది సెల్ ఫోన్లు చోరీకిగురైనవి వాటిని ఎంతో చాకచక్యంగా పట్టుకొని వారి వారి సెల్ఫోన్లను పోలీస్ స్టేషన్లో వరరామచంద్రాపురం, ఎస్సై ఎస్.కె.సాదిక్,బాధితులకు అందించారు.ఈకార్యక్రమంలో విఆర్ పురం ఎస్సై ఎస్.కె సాదిక్,బాధితులు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా జైబీమ్ ర్యాలీ పోస్టర్లు ఆవిష్కరణ:



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: ఏప్రిల్ 8: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:** బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 వ తేదిన బాబా సాహెబ్ బీ ఆర్ అంబేద్కర్ 136 వ జయంతి సందర్భంగా పెనుకొండలో జరిగే జై భీమ్ ర్యాలీ మరియు జయంతి కార్యక్రమానికి సంబందించిన కరపత్రాలను హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో ఆవిష్కరణ చేసారు హిందూపురం నియోజకవర్గం వ్యాప్తంగా జై భీమ్ ర్యాలీ కార్యక్రమానికి బహుజనులు పెద్దఎత్తున తరలి రావాలని బహుజన చైతన్య వేదిక వ్యవస్టాపక అధ్యక్షులు హైకోర్ట్ అడ్వకేట్ శివరామ కృష్ణ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ ఎస్ డి జి ఎస్ డి జి ఎస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర కుమార్ బహుజన చైతన్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనంద్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగార్జున, చల్లాపల్లి ఈశ్వర్ మున్నా ఆర్ సి బి శ్రీనివాసులు బీసీసేన పార్వతమ్మ టైలర్ గంగాధర్ గోల్లపురం అంజి కృష్ణ అలిండియా బి ఎస్ పి హరి కొట్నూరు శేఖర్ ఎంపీటీసీ నాగరాజు జంగాలపల్లి సాయి పైడేటి రాందాస్ సురేష్ రిటైర్డ్ విఆర్వో గోవిందప్ప యారగుంట నరేష్ ఎల్ఐసి నారాయణ స్వామి మారుతీ విలియం భాస్కర్ గురు ప్రసాద్ స్టిఫెన్ వివేక్ విజయ్ అనిల్ గిరి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## వెలుగులో జరిగిన అవినీతి సొమ్మును రికవరీ చేయాలని ప్రాజెక్ట్ అధికారికి వినతి



**చింతూరు :ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి** చింతూరు మండలంలో వెలుగులు జరిగిన అవినీతి సొమ్మును రికవరీ చేసి గ్రూప్ సభ్యులకు న్యాయం చేయాలని సిఐటియు. మహిళా సంఘం. గిరిజన సంఘంలా ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పోలవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్. గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ చింతూరు మండలం లోని గత 2017 -2018 నుండి వెలుగు అధికారులు పాల్పడిన అవినీతి వలన మండలంలోని దాదాపు 600 మంది గ్రూప్ సభ్యులు గత పది సంవత్సరాల నుండి ఎటువంటి లోన్లు పొందక తీవ్రంగా నష్టపోయారు. గ్రూప్ సభ్యుల పేర్లతో లోన్లు అప్పులు ఉండటం వలన రోజురోజుకు వడ్డీ పెరుగుతూ గ్రూప్ సభ్యులపై ఆర్థిక బరాలు పడుతూ నష్టపోతున్నారు. దాదాపు ఒక కోటి 30 లక్షలు రూపాయలు అప్పు గ్రూప్ సభ్యుల పేర్లతో కనబడుట వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదు అని అన్నారు. కావున అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకుని సొమ్ము రికెవరు చేసి నష్టపోయిన వారికి న్యాయం ఏసీ గ్రూప్ సభ్యులకు లోన్లు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కన్వీనర్ పోడియం లక్ష్మణ్. వెలుగు బాధితులు మడకం రాములమ్మ. రాజమ్మ. శారద. శాంతమ్మ. చిన్నమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరంలో పెద్దమ్మ ( దేవర) జాతరకు శ్రీకారం.



**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 8 ప్రజాజ్యోతి ప్రతినిద జి.మదుసుదన్ రెడ్డి** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రుద్రవరం మండల కేంద్రంలోఈనెల 20, 21 తేదీలలో నిర్వహించే పెద్దమ్మ (దేవర) జాతరకు గ్రామ పెద్దలు బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని పెద్దమ్మ గుడి దగ్గర సాంప్రదాయం ప్రకారము ముడుపు కట్టి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని నలుదిక్కుల హద్దులు ఏర్పాటు చేసి హద్దుల దగ్గర అంబలి పోసి పూజలు నిర్వహించారు. అలాగే గ్రామంలో అన్ని వీధుల్లో దున్నపోతును ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఈనెల 20,21 తేదీలలో నిర్వహించే పెద్దమ్మ దేవరకు శ్రీకారం చుట్టామని గ్రామంలో ఇప్పటినుంచి మే 3వ తేదీ వరకు గ్రామంలో ఎలాంటి మాంసాహారాలు భుజించడం, వివాహాది శుభకార్యములు చేయకూడదన్నారు. గ్రామంలోని ప్రజలు పెద్దమ్మ (దేవర )జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పేద ప్రజల ప్రజాసమస్యల పై పి 4 ద్వారా పరిస్కారం చేస్తున్న జమాల్ఖాన్ ను సన్మానించిన 3 విలీన మండలాల టి డి పీ అధ్యక్షులు



**చింతూరు.. ఏప్రిల్....8 ప్రజాజ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కార మార్గాన్ని పి ఫోర్ ద్వారా ప్రవేశపెట్టిన పథకాన్ని చింతూరు తెలుగుదేశం మండల అధ్యక్షులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ మనస్ఫూర్తిగా స్వీకరించి పి ఫోర్ పథకాన్ని విజయవంతంగా మన్య ప్రాంతంలో కొనసాగించడంపై జిల్లా కలెక్టర్ జమాల్ ఖాన్ గారిని అభినందించి సత్కరించడం జరిగింది.. దీనికిగాను విలీన మండలాలైన కూనవరం మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్, వి ఆర్ పురం అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, గెటపాక అధ్యక్షులు బొల్లా పుల్లయ్య బుధవారం జమాల్ ఖాన్ను గౌరవంగా శాలువాతో సన్మానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి ఫోర్ ప్రజా సంక్షేమ పథకాన్ని జమాల్ ఖాన్ అంకితభావంతో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. గిరిజన మారుమూల ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను, త్రాగునీటి సమస్యలను, అగ్ని ప్రమాద బాధితులకు ఆసరాగా ఇంటి నిర్మాణ సామాగ్రిని, అనారోగ్య కారణంగా కుటుంబ యజమానిలు మృతి చెందిన కుటుంబాలకు ఆసరాగా తోడ్పాటు కల్పించి ఆర్థిక సహాయం చేస్తూ అన్ని విధాల ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్న జమాల్ ఖాన్ సేవలు విశిష్టమైన అని కొనియాడారు. జమాల్ ఖాన్ను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వం చేపట్టిన పిఫోర్ పథకాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని మరింత సేవా కార్యక్రమాలు విస్తృతం చేసి ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం మండల ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పి. సాల్మన్ రాజు, ఎస్.కె జానీ, పాల్గొన్నారు.

# ఆంధ్ర కన్నడిగులకు కర్ణాటకలో 5% రిజర్వేషన్ కల్పించాలి

**బళ్లారి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన హోళగుంద కన్నడ యువక సంఘం నాయకులు**



**హోళగుంద, ఏప్రిల్ 8, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న కన్నడ మాధ్యమ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కర్ణాటక ప్రభుత్వం విద్యా మరియు ఉద్యోగ రంగాల్లో 5% రిజర్వేషన్ కల్పించాలని 'కన్నడ యువక సంఘం' డిమాండ్ చేసింది. ఈ మేరకు హోళగుంద కన్నడ యువక సంఘం ప్రతినిధులు బుధవారం బళ్లారి జిల్లా కలెక్టర్ నాగేంద్రప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1956లో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల విభజన జరిగినప్పుడు కర్నూలు,అనంతపురం జిల్లాల్లోని ఆలూరు, ఆదోని, రాయదుర్గం మరియు మడకశిర వంటి ప్రాంతాలు ఆంధ్రప్రదేశ్‌లో చేరినప్పటికీ, అక్కడి ప్రజలు నేటికీ కర్ణాటకతో బలమైన సాంస్కృతిక సంబంధాన్ని కలిగి ఉన్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో 65కు పైగా కన్నడ పాఠశాలల్లో సుమారు 12,000 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు.అయితే 10వ తరగతి తర్వాత కర్ణాటకలో డి ఈ డి, బి ఈ డి,ఇంజనీరింగ్,మెడికల్ తదితర విభాగాల్లో ఉన్నత విద్య కోసం కర్ణాటక కు వచ్చే విద్యార్థులను 'బయటి రాష్ట్ర కన్నడిగులు'గా పరిగణిస్తూ ప్రవేశాలు నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటక కళాశాలల్లో చేరే సరిహద్దు విద్యార్థుల నుంచి భారీగా అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారని, వీరికి ప్రభుత్వ హాస్టల్ వసతి లేదా స్కాలర్‌షిప్‌లు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో ఉద్యోగ భద్రత లేకపోవడంతో తల్లిదండ్రులు వారి పిల్లలను ఇతర భాషా మాధ్యమాల్లో చేరుస్తుండడంతో ఫలితంగా గతేడాది ఆదోనిలో మూడు కన్నడ పాఠశాలలు మూతపడటం ఆందోళన కలిగిస్తోందని అన్నారు.ఈ సందర్భంగా కన్నడ ఒక సంఘం తమ డిమాండ్లు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్‌లోని కన్నడ మాధ్యమ విద్యార్థులకు కర్ణాటక ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యా సంస్థల్లో 5% రిజర్వేషన్ ఇవ్వాలనీ ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అధికారులు ఇచ్చే కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను కర్ణాటకలో ఆమోదించి, హాస్టల్ మరియు స్కాలర్‌షిప్ సౌకర్యాలు కల్పించాలనీ సరిహద్దు కన్నడ పాఠశాలల్లో నెలకొన్న గణితం, సైన్స్ ఉపాధ్యాయుల కొరతను తీర్చడానికి కర్ణాటక ప్రభుత్వం తరపున అతిథి ఉపాధ్యాయులను నియమించాలనీ తమ డిమాండ్లను వెల్లడించారు.సరిహద్దు ప్రాంత కన్నడిగుల గోడును కర్ణాటక ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సరిహద్దు ప్రాంత కన్నడిగులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హోళగుంద కన్నడ యువక సంఘం నాయకులు,శివ శంకర్ గౌడ్,ఉపాధ్యాయులు దొడ్డబసప్ప శాంతమూర్తి,నాయకులు నాగరాజ్ శెట్టి,మంజునాథ గౌడ్,గవి సిద్ధప్ప,కన్నడ సంఘం నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా రత్న ఉత్సవ్ 2025-26 కార్యక్రమం





**టాపర్స్ కు మెరిట్ సర్టిఫికెట్లు అందజేత.**

**ముత్తుకూరు, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)** మండలంలోని రత్నం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ నందు బుధవారం వార్షిక స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో భాగంగా రత్న ఉత్సవ్ 2025-26 కార్యక్రమాన్ని కళాశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. చైర్ పర్సన్ కె వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ వై ప్రపూర్ణ చంద్ర తోపాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన చేతుల మీదుగా ఆర్గానిక్ కెమిస్ట్రీ కర దీపికను చైర్ పర్సన్ ఆవిష్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ పి వేణుగోపాలయ్య, స్కూల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ శశికాంత్, అధ్యాపకులు, సిబ్బంది హాజరయ్యారు. ఫార్మసీ విద్యార్థిని పావని నిర్వహించిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బీ ఫామ్, ఫామ్ డీ నందు టాపర్స్ గా విజయం సాధించిన విద్యార్థులు ఎం వెంకటసరయు ,రుచిత, జహీరా, వైష్ణవి ,అనూష ,ఉదయ చంద్రిక, స్వాతి, హిమశ్రీ,లాలస ,ఆకాంక్ష ,నవ్య యాదవ్, కావ్య శ్రీ ,నిహారిక ,స్వీటీ సంతోషి, భువన శ్రీ, షేక్ లాసిన్ లకు మెరిట్ సర్టిఫికెట్లు తోపాటు మెడల్స్ ను చైర్ పర్సన్ బహుకరించారు. క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు షీల్డ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా తెలుగుతల్లికి మల్లెపూదండ రచయిత

**తెలుగుతల్లి ముద్దు బిడ్డ**

**శ్రీ శంకరంబాడి సుందర చారి**

**వర్ధంతి**



**హాలహర్వి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి న్యూస్** హాలహర్వి మండల పరిధిలోని నిట్రవట్టి గ్రామంలో బుధవారం శంకరంబాడి సుందరాచారి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికారిక గీతమైన మా తెలుగుతల్లికి మల్లెపూదండ రచయితగా చిరస్మరణీయుడు వర్ధంతి సందర్భంగా సీజనల్ హాస్టల్ ఉపాధ్యాయుడు కె.అయ్యనగౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి.అయ్యనగౌడ్ మాట్లాడుతూ తెలుగుతల్లి ముద్దు బిడ్డ ఒక గొప్ప కవి రచయిత ఆత్మ అభిమానం కలిగిన వ్యక్తి. అయినా జననం 1914 ఆగస్టు 10న చిత్తూరు జిల్లా తిరుపతిలో జన్మించారు. మాతృభాష ఆయన పూర్వికులు తమిళడైనప్పటికీ తెలుగు భాష పై మక్కువతో అద్భుతమైన సాహిత్యాన్ని సృష్టించారు. చదువు మదనపల్లి లోని బిసెంట్ థీయోసాఫికల్ కాలేజీలో ఇంటర్మీడియట్ వరకు చదివారు. సాహిత్య ప్రస్థానం ముఖ్యం గా తేటగీతి చందస్సులో రాయడంలో దిట్ట. మా తెలుగు తల్లికి గీతాన్ని కూడా ఆయన చందస్సులోనే రచించారు. సుందర రామాయణందసుందర భారతం రామాయణం భారతాలను తెలుగులో సరళంగా అందించారు. శ్రీనివాస శతకం తిరుపతి వెంకటేశ్వర స్వామి పై రాసిన భక్తి రచన గీతాంజలి అనువాదం రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన గీతాంజలిని తెలుగులోకి అనువాదించారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆయనను ప్రసన్న కవి అని గౌరవించింది ఆయనను సుందర కవి అని పిలుస్తారు. వృత్తి ఆంధ్ర పత్రికలో ఉపాసంపాదికుడుగా ఉపాధ్యాయుడుగా పని చేశారు. జీవితం వ్యక్తిగత జీవితంలో అనేక పొడుగు ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ తెలుగు సాహిత్య కోసం నిరంతరం కృషి చేశారు. తిరుపతిలోని అన్నపూర్ణ సర్కిల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024లో ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పింది. మరణం 1977 ఏప్రిల్ 8న తిరుపతిలో కన్నుమూశారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి కోసం నూతన మోటార్ పంపు ఏర్పాటు

**సంతోషం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు**





**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 8 ప్రజాజ్యోతి ప్రతినిది** సిరివెళ్ల మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో ఎస్టీ కాలనీ యందు వాటర్ పంపు పనిచేయక పోవడంతో ఎస్టీ కాలనీవాసులు ఈ వేసవిలో మంచినీటి కోసం ఎన్నో అగచాట్లు పడుతున్నారని గమనించిన మహాదేవపురం టిడిపి ఇన్చార్జ్ పి, ఎ, సి,య స్ డైరెక్టర్ వెలుగోడు మహేష్ తక్షణమే స్పందించి నూతనంగా వాటర్ మోటర్ పంపును ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా ఇప్పుడు ఉన్నటువంటి ఎండలు చాలా ఎక్కువగా ఉన్నాయని ప్రజలు ఈ వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను కాలవలకు, నీటి కుంటలకు, బావులకు, ఈత కొట్టడానికి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తమ పిల్లలపై శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూత్ లీడర్ డి చిన్న, రమణ, బాలాజీ, ఖాదర్,తదితరులు పాల్గొన్నారు.

## మాండవ్య నది రక్షణ గోడ ఏర్పాటు చేయాలి

**సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు**



**రాయచోటి ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి** రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని మాండవ్య నది పరిసరాలను బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు పరిశీలించారు, గతంలో వర్షాల కారణంగా నది ప్రవాహం పెరగడంతో నదీ పరివాహక ప్రాంత ప్రజలకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాండవ్య నది వెంట తక్షణమే రక్షణ గోడ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రక్షణ గోడ లేకపోవడం వల్ల సమీప గ్రామాల ప్రజలు ఎప్పటికప్పుడు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు.అలాగే, నది తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అవసరమైన పనులు ప్రారంభించాలని కోరారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు బత్తుల వెంకటరమణ, పి ఆంజనేయులు, గంగయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యువ నేత సిబి. మంజునాథ్ రెడ్డీ



**గుంతకల్లు ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మహేంద్ర కళ్యాణ్ మండలం లో వైస్సార్సీపీ 11వ వార్డ్ సీనియర్ నాయకులు వన్నూర్ స్వామి ఆహ్వానం మేరకు వారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం యువ నేత సిబి.మంజునాథ్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి గదిలింగేశ్వరా చిన్నబాబు వారితో పాటు వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు ఎండిఆర్. ఖలీల్,11వ వార్డ్ సీనియర్ నాయకులు రుక్కు బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రంగనాయకులు, యూత్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షు లు అబ్దుల్ బాసిత్,పార్టీ సీనియర్ నాయకులు బిఎంవిటి మస్తాన్, యూత్ వింగ్ పట్టణ అధ్యక్షులు మనోజ్ కుమార్, జూనెద్ మరియు వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ వాటర్ ను ఎటువంటి సంకోచం లేకుండా ఉపయోగించుకోవచ్చు

**: మున్సిపల్ కమిషనర్**



**గుంతకల్లు ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పురపాలక సంఘం నందు గత రెండు రోజులు నుంచి మున్సిపల్ నీరు కలర్ గా వస్తున్నాయి అని పలు వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బందికి దృష్టికి తెలియజేసినందున బుధవారం ఎస్ ఎస్ ట్యాంక్ ను పరిశీలించడానికి ప్రత్యేక బృందాలను పిలిపించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి తెలిపారు. వాటర్ టెస్టింగ్ ల్యాబ్ లో నేడు మురళి సీనియర్ వాటర్ అనలిస్ట్ రీజినల్ పబ్లిక్ లాబరేటరీ, బుసప్ప శాంపుల్ టేకర్, మరియు నంద్యాల మున్సిపాలిటీ లాబరేటరీ నాగిరెడ్డి (కెమిస్ట్) వారిచే రిజిడ్యువల్ క్లోరిన్ (ఆర్ సీ) పరీక్ష: 2 పీపీఎం రంగు: 2 హేజెన్ యూనిట్లు మొత్తం కరిగిన ఘనాలు ( టిడిఎస్) పరీక్ష: 434 మి.గ్రా/లీటర్ పిహెచ్ అవసరమైన పరీక్ష: 7.3 నైట్రైట్ (చీూ2) పరీక్ష: గుర్తించబడలేదు టర్బిడిటీ పరీక్ష: ముడి నీరు (ఘుష ఔ్ఞవతీ): 15.7 చీఖ శుద్ధ నీరు (కలర్ వాటర్): 1.5 ఎన్ టీ యు అమోనియాకల్ నైట్రోజన్ (ఎన్ గా): గుర్తించబ డలేదు టెస్టులను నిర్వహిం చడం జరిగినది.ఈ టెస్ట్ నందు ఎలాంటి హానికర పదార్థాలు లేవు అని నిర్ధారిం చడం అయినది. కావున పుర ప్రజలందరూ మున్సిపాలిటీ వాటర్ ను ఎటువంటి సంకోచం లేకుండా ఉపయో గించవలసిందిగా మున్సిపా లిటీ తరఫున తెలియజేస్తు న్నామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## కాగువాడ ప్రత్యేక అధికారిగా బి కృష్ణారావు.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.**పాతపట్నం మండలం లో పంచాయతీలకు సర్పంచ్ల పదవీకాలంతో ముగియడంతో మండలంలోని అధికారులను పంచాయతీల ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించింది. ఈ క్రమంలో పాతపట్నం డిప్యూటీ ఎంపీడీవో గా పని చేస్తున్న బి. కృష్ణారావు మండలంలోని కాగువాడ సచివాలయం ప్రత్యేక అధికారిగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతోపాటు కాగువాడ మాజీ సర్పంచ్ నల్లి జగదీశ్వరరావు, బోని వెంకటరమణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి నూతన మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ జి. మహేష్ బాధ్యతలు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి నూతన మెడికల్ ఆఫీసర్‌గా నియమితులైన డాక్టర్ జి. మహేష్ కుమార్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి, వైద్య సేవల మెరుగుదల, అవసరమైన సదుపాయాలపై ఎమ్మెల్యే కి వివరించారు. ఈ సమావేశంలో అభివృద్ధి కమిటీ సభ్యుడు చిలగల రాజగోపాల్ కూడా పాల్గొన్నారు. అభివృద్ధి పనులపై స్పందించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం , ఆసుపత్రి పురోగతికి అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో పామిడి ప్రభుత్వ ఆసుపత్రిని మరింత మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ భేటీతో పామిడి ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## హెల్మెట్ ధారణపై ద్విచక్ర వాహనదారులకు సామర్లకోట ఎస్సై ఎం రాజా అవగాహన



**ఓకాకినాడ జిల్లా ఏప్రిల్ 08( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** సామర్లకోట పట్టణంలోని పిఠాపురం రోడ్డుపై వాహనదారులకు హెల్మెట్ ధారణపై సామర్లకోట ఎస్సై ఎం రాజా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అయన ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు. హెల్మెట్ ధరించడం ద్వారా రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. చాలా మంది నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని, అందువల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ అవసరంపై అవగాహన కల్పిస్తూ, సురక్షిత ప్రయాణం కోసం సూచనలు అందించారు. ప్రతి వాహనదారుడు వాహనం యొక్క ప్రతి రికార్డు కలిగి ఉండాలన్నారు.

## సీఎం పర్యటనకు హై అలర్ట్ కాన్వాయ్ మార్గాన్ని స్వయంగా తనిఖీ చేసిన ఎస్పీ





**బాపట్ల ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వేమూరు నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేస్తూ బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ బుధవారం సాయంత్రం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించి భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. సూరేపల్లి పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి ప్రారంభమైన ఈ ట్రయల్ రన్ వేమవరం మీదుగా ప్రజా వేదిక ప్రాంగణం వరకు సాగింది. అనంతరం అక్కడి నుంచి రైతుల పొలాలు, పార్టీ క్యాడర్ సమావేశ ప్రాంగణం వరకు కాన్వాయ్ మార్గాన్ని పరిశీలించి తిరిగి హెలిప్యాడ్ వద్ద ముగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కాన్వాయ్ ప్రయాణంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, బందోబస్త్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ట్రాఫిక్, ప్రజా వేదికలు తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహించే సిబ్బంది సంయమనంతో వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా చూడాలని సూచించారు. సీఎం పర్యటన ప్రారంభం నుంచి ముగిసేంత వరకూ సమర్ధవంతంగా భద్రత నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## గిరిజన కుటుంబాల మధ్య..... దువ్వూరు జన్మదిన వేడుకలు.

వంద కుటుంబాలకు పాదరక్షలు పంపిణీ.




**ముత్తుకూరు, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)** మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, విరూపాక్షేశ్వర స్వామి ఆలయ వంశపారపర్య ధర్మకర్త దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం గ్రామస్తులు గిరిజన కుటుంబాల మధ్య ఘనంగా జరిపారు. మిట్టపాలెం సర్కిల్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి దువ్వూరును ఆహ్వానించి ఆయన సమక్షంలోనే వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ కేక్ కటింగ్ చేయించినారు. బాణాసంచా పేలుళ్లు, ఆత్మీయత మధ్య ఈ కార్యక్రమం కొనసాగింది. దువ్వూరు అభిమానులు సుమన్ తో పాటు మరికొంతమంది కార్యక్రమాన్ని నిర్వహించారు. 100 మంది గిరిజన కుటుంబాలకు పాదరక్షలు పంపిణీ జరిగింది. ఈ నేపథ్యంలో దువ్వూరును ఘనంగా సన్మానించినారు. ఈ సేవా కార్యక్రమం పట్ల గిరిజనులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. అభిమానంతో గ్రామస్తులు జన్మదిన వేడుకలు జరపడం సంతోషంగా ఉందన్నారు. తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దారా విజయమ్మ,శేఖర్ ,రమేష్ ,ప్రసాద్ ,గంగాధర్ ,కృష్ణ సుధీర్ , కోటి ,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు పాల్గొన్న ఎమ్మెల్యే బివి



**నందవరం ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని ముగతి గ్రామానికి చెందిన టీడీపీ పార్టీ నాయకులు బోయ చిన్ని ఉసేని దస్తగిరి కుమారుడు వివాహ వేడుకలకు బుధువారం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ కాసింవలి,నందవరం సహకార బ్యాంక్ చైర్మన్ ధర్మాపురం గోపాల్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముగతి భార్గవ్ యాదవ్,ఎమ్మిగనూరు మండలం కన్వీనర్ కేటి వెంకటేష్,సోగునూరు జగదీష్,టీడీపీ ముగతి గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు, మాజీ ఎంపీటీసీ గుర్ని అంజినయ్య,కాప వీరారెడ్డి,గొర్రెల సంఘ అధ్యక్షుడు కొండారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కదుబూరి, బోయ శ్రీనివాసులు, బోయ ఈరన్న, బోయ నరసన్న, నడిపి నరసన్న, అర్జున్ యాదవ్, ఈడిగ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వైస్సార్సీపీ నాయకులను పరామర్శించిన వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త వై.వెంకటరామి రెడ్డి



**గుంతకల్లు ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని లైఫ్ లైన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పాత కొత్తచెరు వు గ్రామం వైస్సార్సీపీ నాయకులు ప్రభాకర్ రెడ్డిని, నల్ల దాసరి పల్లి అనిల్ కుమార్ ని మరియు వెంకటాం పల్లి గ్రామం బాలుడు తో పాటు మరి కొందరిని బుధవారం లైఫ్ లైన్ హాస్పిటల్ కు వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై.వెంకట రామి రెడ్డి వెళ్లి చికిత్స పొందుతూన్న వారిని పరామర్శించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ లకు సూచించారు. వారితో పాటు వైస్సార్సీపీ గుంతకల్లు మండలం అధ్యక్షులు బి.రాము, బిసి సెల్ నియోజ కవర్గం అధ్యక్షులు రంగనాయ కులు మరియు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వైసీపీ అధినేత జగన్మోహన్రెడ్డిని కలిసిన ముదునూరి మురళీ కృష్ణంరాజు



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 08( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** వైసీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డిని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త వద్దె రఘురాం ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాల పైన చర్చించారు. ఆయనతో పాటు తాడేపల్లిగూడెం నియోజకవర్గం సమన్వయకర్త వద్దె రఘురాం జగన్మోహన్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

## సప్లయర్ షాప్ ప్రారంభించిన టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు శకుంతలమ్మ.



**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 8 ప్రజాజ్యోతి ప్రతినిది** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శివ గౌరీ గణేష్ సప్లయర్స్ షాపును నంద్యాల జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి మరియు నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ సి బూసిరెడ్డి తదితర ప్రముఖులు బుధవారం ప్రారంభించారు. చాకలి గురువయ్య, వై మధు సంయుక్తంగా గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా సప్లయర్ షాపు పెట్టడం వల్ల సామానులు అందుబాటులో ఉంటాయని శకుంతలమ్మ తెలియజేశారు. గ్రామంలోని ప్రజలు శుభ కార్యక్రమాలు ఉత్సవాలు పండుగల సమయంలో యాల్లూరు శిరివెళ్ల ప్రాంతాలకు వెళ్లి సప్లయర్ సామానులు తెచ్చుకునేవారని నేడు కోటపాడు గ్రామంలోనే అందుబాటులో ఉన్నాయని సప్లయర్ షాపు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన అనంతరం కల్లూరి శకుంతలమ్మ పేర్కొన్నారు.

## చిన్నమండెం మండలంలో రోడ్డు భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**కూడళ్లలో అవసరమైన ప్రతి చోట లైటింగ్ ఏర్పాటు చేయాలి**

**హైవే కనెక్టివిటీ రోడ్ల కిరువైపులా చెట్లపొదలు తొలగించాలి**

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**చిన్నమండెం, ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి** చిన్నమండెం మండలంలో రోడ్డు భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం చిన్నమండెం మండలంలో రోడ్డు భద్రత అంశంపై అధికారులతో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి రోడ్డు భద్రత అంశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఏ ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఉన్నాయి, లైటింగ్, సూచిక బోర్డులు, కూడలల్లో లైటింగ్ సౌకర్యం ఉందా లేదా, హైవేకు కనెక్టివిటీ రహదారిలలో మరియు మలుపులలో రోడ్డు కిరువైపులా చెట్ల పొదలు పెరిగిన అంశాలు తదితరాలను కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా దాదాపు 40 ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఉన్నాయని అధికారులు కలెక్టర్కు వివరించారు. ముఖ్యమైన కూడళ్లలో, మలుపుల వద్ద, స్పీడ్ బ్రేకర్లు ఉన్న ప్రాంతంలో సూచిక బోర్డులు, తప్పనిసరిగా లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. హైవే కనెక్టివిటీ గ్రామీణ రోడ్ల కిరువైపులా చెట్లపొదలు తొలగించాలన్నారు. ఇందుకు సంబంధించి రవాణా, పంచాయతీ, విద్యుత్తు, పోలీసు, ఇతర సంబంధిత శాఖలన్నీ సమన్వయంగా కృషిచేసి ప్రమాదాల రహితంగా రోడ్డు భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్సులు ఎఫ్ సి లు ఆర్టీవో కార్యాలయంలోని ఇవ్వాలి

**గుంతకల్లు ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ అలాగే పాత పద్ధతి ప్రకారం ఎఫ్ సి స్థానిక ఆర్టీవో ఆఫీస్ లోనే ఇవ్వాలని ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు తలారి సురేష్, ఈశ్వరయ్య అన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఆర్టీవో కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్టీఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మండల అధ్యక్ష తలారి సురేష్ కార్యదర్శులు ఈశ్వరయ్య, ఆటో డ్రైవర్లు కి డ్రైవింగ్ లైసెన్స్ లో ఇవ్వాలని అలాగే పాత పద్ధతి ప్రకారం ఎఫ్ సి లు స్థానిక ఆర్టీవో ఆఫీస్ లో నే ఇవ్వాలని,ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు మల్లయ్య ఆటో డ్రైవర్లు యూనియన్ గౌరవ అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు అధ్యక్షులు అంజి కిరణ్ ఈ సందర్భంగా మాట్లాడు తూ డిగ్రీ లు చదివిన వారు ఏమి చదువురాని వారు ఆటో నడుపుకుం టూ జీవనం గడుపుతున్నారు. దాదాపు 15,20 సంవత్సరాలుగా ఆటో డ్రైవర్లుగా పని చేసు కుంటూ చాలీచాలని ఆదా యంతో కుటుంబ భారాన్ని మోస్తూ జీవిస్తున్నారు. అలాంటి వారి కి ఎలాంటి నిబధనలు లేకుండా డ్రైవింగ్ లైసెన్సులు ఇవ్వాలని అన్నారు.

## మూడు మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు బుధవారం మూడు మండ లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం అయిపోవడంతో మూడు మండలాలకి స్పెషల్ ఆఫీసర్స్ నుండి నియమించడం జరిగినది వారికి తెలియజేయ డమేమనగా మూడు మండ లాలలో ఉన్న ఏ ఒక్క చిన్న సమస్య మీ దృష్టికి వచ్చిన వెంటనే మీరు స్పందించి ఆ సమస్యను పరిష్కరించి విధం గా చేయాలని మూడు మండ లాల అధికారులకు తెలియజే శారు. అలాగే వేసవికాలం ఎక్కువ ఉండడంతో ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఏ ఒక్క గ్రామంలో నీటి సమస్య రాకుండా చూసుకోవాలని తెలియ జేశారు. మండల అధికారులు మాట్లాడుతూ మా దృష్టికి ఏ చిన్న సమస్య వచ్చినా వెంట నే మేము స్పందించి పరిష్క రించే విధంగా చేస్తామని తెలియజేశారు. మూడు మండలాల నుంచి ఒక్క చిన్న నాయకులు కార్యకర్త వచ్చినా వారి సమస్యలు పరిష్కరించే లాగా చూస్తామని తెలియజే శారు. పరిష్కారం కానీ సమ స్యలను మీ దృష్టికి తీసుకువ స్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండ లాల అధికారులు గుంతకల్లు పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యక ర్తలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగింది.

# పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టాలని ఈ నెల 17న సిపిఐ పాదయాత్ర



**వేలేరుపాడు :08 ఏప్రిల్ వేలేరుపాడు :జనం రిపోర్టర్ (శివరామ్ )** ఊహించని వరదతో 2024 జులైలో తెగిపోయిన పెదవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 17న పాదయాత్ర నిర్వహిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. మండలంలోని ఇప్పలగుంపు గ్రామంలో పిట్ట ప్రసాద్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దవాగు తెగి రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వం మరమ్మత్తుల విషయంలో పట్టించుకోకుండా రైతులను నట్టేట ముంచిందన్నారు. సుమారు 20 వేల ఎకరాల ఆయకట్టుగా ఉన్న ప్రాజెక్టు బాగోగులు ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. విలీన మండలాలైన వేలేరుపాడు కుక్కునూరులోని వేల మంది రైతులు వ్యవసాయ కూలీలకు ఆ ప్రాజెక్ట్ ఎంతో అవసరమైందన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో రెండు పంటలు పండే భూములు సైతం వర్షాధారంగా మారాయి అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ప్రాజెక్టు తెగ్గిపోవడం వలన పడుతున్న ఇబ్బందులను పదేపదే రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్న పట్టనట్లుగా వ్యవహరించడం సరైన చర్య కాదన్నారు. అలాగే ఈ ప్రాంతంలో అనేక ఏళ్లుగా గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా, గ్యాస్ కొరత వలన ప్రజల్లో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే రోజుల్లో పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టాలని దశ దశలుగా సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈనెల 17న నిర్వహించే పాదయాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య జాతీయ కార్యదర్శి వర్గ సభ్యురాలు అక్కినేని వనజ తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, సీనియర్ నాయకులు సన్నేపల్లి సాయిబాబు, మండల కార్యదర్శి బాడిశ రాము, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొప్పుల నాగరాజు, అయిత సురేష్, పిట్ట వీరయ్య, రమాదేవి స్థానిక నాయకులు మడివి కామయ్య, బంధం అర్జున్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## అక్రమ గోశాల మూసివేత

నిర్వాహకులకు ముందస్తు హెచ్చరిక నోటీసులు



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్::** 08 గోకవరం మండల శివారు కృష్ణునిపాలెం గ్రామ పరిధిలోని రామన్నపాలెంలో లే-అవుట్ లో ఎటువంటి నిర్వహణ పరిమితులు మరియు అనుమతులు లేకుండా గోశాల పేరుతో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా జంతు సంరక్షణ చట్టానికి విరుద్ధంగా నడుపుతున్న ప్రదేశంలో దాడి చేసినట్లు గోకవరం ఎస్సై వి. ఎన్.వి. పవన్ కుమార్ బుధవారం తెలిపారు. సదరు నిర్వాహకులు మరియు ఇతరులకు నోటీసులు జారీచేసి సదరు అక్రమ గోశాలను పూర్తిగా మూసివేసినట్లు తెలిపారు. మండలంలో ఎటువంటి అక్రమ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావులేదని, అటువంటి మండలంలో ఎక్కడ జరిగినా తన దృష్టి తీసుకురావాలని ఈసందర్భంగా ఆయన తెలిపారు.

## పి.వెంకటాంపల్లి లో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్..



**కంబదూరు ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్, అన్నారు. కంబదూరు మండలంలోని పి.వెంకటాంపల్లి గ్రామ పెద్దలు మరియు యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన బుధవారం ఘనంగా ప్రారంభించారు. పి.వెంకటాంపల్లి తన సొంత గ్రామం కావడంతో, యువత క్రీడల పట్ల చూపుతున్న ఆసక్తిని ప్రోత్సహిస్తూ ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు అయ్యే పూర్తి ఖర్చు బద్దే నాయక్, అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన వసతులతో పాటు బహుమతులు కూడా ఆయనే సమకూర్చడం పట్ల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ నియోజకవర్గ స్థాయి పోటీలకు విశేష స్పందన లభించింది. మొత్తం 45 జట్లు ఈ టోర్నమెంట్ లో పాల్గొనున్నారు.విజేత జట్టుకు రూ. 30,000 వేల రూపాయలు నగదు బహుమతి మరియు ఆకర్షణీయమైన కప్,రన్నర్ జట్టుకు రూ. 20,000 వేల రూపాయలు నగదు బహుమతి మరియు కప్, అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత ప్రతినిధులు మల్లికార్జున, రామలింగప్ప, రాజు, శివ, ప్రసాద్ రెడ్డి, తిమ్మానాయక్, ఉపేంద్ర రెడ్డితో పాటు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అబ్దుల్ వాహబ్, చిరంజీవి మరియు అధిక సంఖ్యలో గ్రామస్థులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా పామిడి మండలంలో. సోషల్ మీడియా ప్రెసిడెంట్ పామిడి నాగేష్ యాదవ్ కు ఇవ్వడం జరిగినది



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా పామిడి మండలంలో వైయస్సార్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో. వీరాభిమాని అయిన.నాగేష్ యాదవ్ కు సోషల్ మీడియా ప్రెసిడెంట్ గా ఇవ్వడం జరిగినది కావున ఆయన ఎంతో మందిని సంపాదించుకున్న అభిమానం ప్రజలందరూ దృష్టిలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషిగా ప్రజలందరూ ఎంతో ఆనందించారు ఆయనకి ఇవ్వడం మా పామిడి లో ఎంతో ఆనందంగా మా ఫ్రెండు ఇంత ఎత్తుకు ఎదగాలని పై ప్రమోషన్లకు పోవాలని ఇంకా ఎదగాలని కోరుకుంటున్నాం. కిరణ్ సుబ్బు

## కంబదూరు లో ఘనంగా ఉట్ల పరుష..



**కంబదూరు ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలోని కమల మల్లేశ్వ ర స్వామి రథోత్సవ కార్యక్ర మాల్లో భాగంగా బుధవారం స్థానిక గ్రంథాలయ ఆవర ణంలో ఉట్ల పరుష ను అత్యంత వైభవంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరుపు కున్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు మహిళ లు,యువకులు పెద్దలు అనే తారతమ్య భేదం లేకుండా ,భక్తిలో విలీనమై ఉత్సాహంగా సంబరాలను నిర్వ హించుకున్నారు.ఉట్ల పరుష ను తిలకించడానికి చుట్టూ ఉన్న గ్రామాల నుండి విశేష సంఖ్యలో తరలి వచ్చారు.విచ్చేసిన భక్తాదులకు నిర్వాహకులు అన్ని సదుపాయాలను సమకూర్చారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉట్ల పరుష కార్యక్రమాన్ని ముగించారు.ఎస్ఐ లోకేష్ కుమార్ పర్యవేక్షణలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.. ఈ సందర్భంగా మండల ప్రజలు పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్టాపనకు 25 వేలు విరాళాలు ఇచ్చిన మందుల వెంకటేష్



**గుంతకల్లు ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** ఆంధ్ర ప్రదేశ్ దళిత మహాసభ గుంతకల్లు వారి ఆధ్వర్యంలో ఏర్పడిన భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు కత్తి నాగయ్య, శ్రీనివాస రాజు, కేవల్ స్వామి దాస్, జింకల వేణుగోపాల్, కాజీ పురం రాంబాబు, ఎం నాగార్జున, జయరాం, విల్సన్, రాధాకృష్ణ, మోషే, ప్రభాకర్ తదితరులు కొనకొండ్ల వద్ద నెలకొల్పిన భారత్ పబ్లిక్ స్కూల్ కరస్పాం డెంట్ మంజుల వెంకటేష్ ని స్కూల్లో కలవడం జరిగింది. వారు కమిటీ సభ్యులను సాదరంగా ఆహ్వానించి, అంబేద్కర్ కాంస్య విగ్రహమునకు 25 వేల రూపాయలను విరాళంగా అందించుటయే గాక తరగతి గదలన్నిటిని సభ్యులకు చూపించి, పిల్లలతో మమ్ము మమేకం చేసి వారి ఆనందం లో పాలు పంచుకునే అవకా శం కల్పించినందుకు వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. పిల్లలకు మీరు నేర్పుతున్న విద్య, విధానాన్ని వారి ఆశయాలను మాకు వివరించి నారు. పిల్లలకు ఆరోగ్యకరమైన అలవాట్లు, మంచి భోజనం వసతి కల్పించి వారి ఆరోగ్యం పట్ల ఆయన చూపుతున్న శ్రద్ధ మా అంద రికీ ఆనందాన్ని పంచింది. మొత్తం మీద పిల్లల్లో మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల మక్కువ కలిగించి ఆంగ్ల భాషను సహితం డిజిటల్ విధానంలో పిల్లలకు బోధిస్తు న్న ఈ స్కూలు మంజుల వెంకటేష్ పర్యవేక్షణలో దినదిన ప్రవర్త మానమై పిల్లలకు మంచి విద్యను విజ్ఞానాన్ని ,ఆటపాటలతో చక్కని సంస్కృతి సంప్రదా యాలను ప్రసాదించే విద్యాల యంగా విరాజిల్లగలదని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ కమిటీ సభ్యులు అన్నారు.

## ఏలేశ్వరంలో రిలే నిరాహార దీక్షలు

**బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలి: బిసివై పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గొంప శివకుమార్ యాదవ్**



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 08( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఈనెల 11వ తేదీన చేపట్టనున్న 'బీసీ ధర్మదీక్ష' (ఆమరణ నిరాహార దీక్ష)కు మద్దతుగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో నిరసన సెగలు మొదలయ్యాయి. బుధవారం ఏలేశ్వరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో బీసీవై పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గొంప శివకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల హక్కుల కోసం బోడె రామచంద్ర యాదవ్ చేస్తున్న పోరాటం చారిత్రాత్మకమని కొనియాడారు. చట్టసభల్లో, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, తక్షణమే బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. రాజధాని ప్రాంతంలో బీసీలకు 1000 ఎకరాల భూమిని కేటాయించాల ని, కులాల వారీగా కార్పొరేషన్లకు నిధులు విడుదల చేసి, సమగ్ర కుల గణన చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.తమ నాయకుడు చేపట్టనున్న ఆమరణ దీక్షకు నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాలు, ప్రజా సంఘాలు పూర్తిస్థాయిలో మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ రిలే దీక్షల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపి, ధర్మదీక్షను విజయవంతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నాయకులు సి.రాయవరం మాజీ సర్పంచ్ దేవర శీను, వేగుపాటి అర్జున్, సానబోయిన ఆది బాబు, పల్లా గంగబాబు, జి శివ, బొడ్డు అనిల్ కుమార్, పి. అప్పయ్యమ్మ, ఎం. చిలకమ్మ, ఒమ్మి సురేంద్ర, శరణం మల్లేష్, కే ప్రసాద్, ఎస్ హరీష్, ఎం నాని, దయామణి తదితరులు పాల్గొన్నారు.

## సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, భవాని ఆధ్వర్యంలో జనసేనలో భారీ చేరికలు





**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.**శ్రీకాకుళం జిల్లా పాత పట్నం నియోజకవర్గంలో జనసేన పార్టీలో భారీగా చేరికలు చోటుచేసుకున్నాయి. మాజీ వైసీపీ మండల అధ్యక్షుడు రేగేటి షణ్ముఖ రావు, మాజీ సర్పంచ్ మజ్జి భుజంగ రావు, ఎస్సీ సెల్ నాయకుడు యెడ్ల గోవింద్ రావు, సోషల్ మీడియా నాయకుడు పెద్దింటి హేమంత్ కుమార్ తో పాటు స్థానిక వైసీపీ మహిళా నాయకురాలు మరియు వారి అనుచరులు కలిసి 300 మందికి పైగా జనసేన పార్టీలో చేరారు.ఈ కార్యక్రమం శ్రీకాకుళం సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ మరియు పాతపట్నం నియోజకవర్గ నాయకురాలు కొరికాన భవాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. పార్టీలో చేరిన వారికి నాయకులు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన మరియు అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతున్న జనసేన పార్టీ సిద్ధాంతాలు ఆకర్షణీయంగా ఉండటంతోనే భారీగా చేరికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పాతపట్నం నియోజకవర్గంలో జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతి నివాళులుర్పించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరుణం రామ్మోహన్ చౌదరి..



**కంబదూరు ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని రాళ్ల అనంతపురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కమ్మ తిమ్మరాజు, బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి కరుణం రామ్మోహన్ చౌదరి, మాజీ ఎంపీపీ లక్ష్మీ నారాయణ, దండా వెంకటేశు లు,మృతిని నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూల మాలలు వేసి నివాళులు అ ర్పించి వీరి ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, దుబ్బ రామాంజి, కామన్న, హక్కులప్ప, రామాంజి, నరసింహులు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)** బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధవటం రోడ్డు లోని రామాలయం వద్ద కడప జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు బద్వేల్ అర్బన్ పోలీసు వారి ఆధ్వర్యంలో కడప కళా జాతర బృందం ఏర్పాటుచేసిన సమాజంపై - సైబర్ వల అనే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళా జాతర బృందం సమాజంలో జరిగే డిజిటల్ అరెస్టులు. బెట్టింగ్ యాప్స్. సైబర్ నేరగాళ్లు.. వంటి సోషల్ మీడియా నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ జాతర బృందం పలు అవగాహన కార్యక్రమాలను స్కిట్ ల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణ మాట్లాడుతూ వీడియో కాల్ ద్వారా డిజిటల్ అరెస్టులు అనేటువంటివి ఉండవని సమాజంలో తల్లిదండ్రులు తమ బిడ్డలకి సత్ప్రవర్తన తో కూడిన జీవన ప్రమాణాలను నేర్పించాలని ఇలాంటి అవగాహన కార్యక్రమాల లో పాల్గొని సోషల్ మీడియా మాయలో మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ అర్బన్ ఎస్సైలు కొండారెడ్డి చిరంజీవి పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఏబీఎన్ పత్రిక మీడియా కార్యాలయాలపై దాడి అప్రజాస్వామ్యం

**చాగలమర్రి , ఏప్రిల్ 08( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు ఏవైనా ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేదానికి ప్రభుత్వాల పథకాలను ప్రజల్లోకి తీసుకొని పోయేదానికి, వాటి తప్పులను ప్రజలకు చూపించడానికి పనిచేస్తుంటే... అలాంటి తరుణంలో ఈ పత్రిక మరియు మీడియా సంస్థలపై కొంతమంది వైసిపి నాయకులు, కార్యకర్తలు దాడి చేయడం అమానుషం, అప్రజా స్వామీకం. వైసిపి నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి చట్టసభల్లో ఆమోదం ముద్ర పొంది,.. రాజముద్ర తో ఆమోదం తెలిపిన సందర్భంలో ఈ విషయాన్ని జీర్ణించుకోలేక వారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని గత వైసీపీ ప్రభుత్వంలో లాగానే అరాచకాలు చేయాలని పత్రికలను అధికారులను, ప్రజలను బెదిరించుకోవాలి అనే ఆలోచనలో ఉన్నట్లున్నారు. ఇప్పుడు ఉన్నది తెలుగుదేశం ప్రభుత్వం ఇలాంటి ఆలోచనలు ఆచరణకు కానివి. చంద్రబాబు నాయకత్వంలో ఇలాంటి అరాచకాలను అణగదొక్కేలా చర్యలు తీసుకుంటారని ఈ సందర్భంగా హితువు పలకడం జరిగింది.. అంతేకాకుండా గతంలో మొదట రాజధాని ప్రస్తావన అమరావతి పేరు వచ్చినప్పుడు ఆరోజు ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి గారు మద్దతు ఇచ్చారు తర్వాత ఆయన అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మూడు రాజధానులు అని




కాలయాపన చేసి చివరిలో వైజాగ్ రాజధాని అంటూ మాట మార్చి ఇప్పుడు మళ్లీ మాదిగ అనే ఒక కొత్త పదాన్ని తెరపైకి తీసుకొని రావటం చూస్తుంటే విన్న ప్రతిపక్ష నేతగా ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజా పరిపాలన కోసం ఒక నిర్దిష్టమైన నిర్ణయం తీసుకోలేని వ్యక్తి రాబోయే రోజుల్లో రాజకీయాలకు అర్హుడా అని చెప్పి ప్రశ్నిస్తూ ఉన్నాను. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ బిసి స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు,పట్టణ ఉపాధ్యక్షుడు కామిశెట్టి రమేష్,బీసీ సంఘం అధ్యక్షులు టైలర్ భాష , మైనార్టీ నాయకులు సయ్యద్ బషీర్, వీరంరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, కరిముల్లా , బాబయ్య, బాల దస్తగిరి, ప్రతాప్, కశినేని ఓబులేసు, మల్లెం మురళి, మహబుబ్పీరా, ఫారుక్, పీరయ్య, కలాం బీడీ బషీర్, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పీఏడీపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం : డాక్టర్ శ్రీకాంత్ రాజు




**మంచిర్యాల అర్బన్ :** డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పీఏడీ) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్, ఎండోవాస్కులర్ సర్జన్, క్లీనికల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ శ్రీకాంత్ రాజు అన్నారు. బుధవారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ ఉన్న వారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పీఏడీ) సమస్య వేగంగా పెరుగుతోందని వెల్లడించారు. డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చు న్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం ముఖ్యమని వివరించారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ నవీన్ కుమార్ పాలకుర్తి పాల్గొన్నారు.

## ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన డిఎస్పీ నాగేంద్ర చారి

**రాజన్న సిరిసిల్ల** సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద మార్కండేయ ఫార్మసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిఎస్పీ నాగేంద్రచారి ప్రారంభించారు వేసవి కాలంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని డిఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భం గా డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, మరిన్ని సంస్థలు ముందుకు వచ్చి ప్రజలకు సహాయం చేయాలని సూచించారు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఫార్మసీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తమిళనాడు ఎన్నికల్లో కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్

**హైదరాబాద్ :** తమిళనాడు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా పాల్గొననున్నారు. కాంగ్రెస్ తరఫున ఆయన్ను స్టార్ క్యాంపెయినర్‌గా ఏఐసీసీ ప్రకటించింది. విడుదల చేసిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి లనూ చేర్చింది. కాగా..తమిళనాడులో తెలుగువారి సంఖ్య ఎక్కువగానే ఉన్న నేపథ్యంలో అక్కడ సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారం ప్రాధాన్యం సంతరించుకుంది.

## సూరేపల్లిలో సీఎం పర్యటనకు కౌంట్‌డౌన్ రైతులతో ప్రత్యక్ష చర్చలు

**బాపట్ల ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9న బాపట్ల జిల్లాలో పర్యటించనున్నారు. వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామంలో నిర్వహించనున్న రీ సర్వే పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొననున్నారు. ఉదయం తాడేపల్లి నుంచి హెలికాప్టర్ ద్వారా బయలుదేరే సీఎం, భట్టిప్రోలు హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడి నుంచి సూరేపల్లిలోని ప్రజా వేదికకు చేరుకుంటారు. ప్రజా వేదికలో మధ్యాహ్నం వరకు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి రెవెన్యూ సమస్యలపై రైతులు, అధికారులతో ముఖాముఖి చర్చలు జరపనున్నారు. అనంతరం పార్టీ క్యాడర్ సమావేశంలో పాల్గొని సాయంత్రం తిరిగి బయలుదేరనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్



కుమార్‌వాసుదేవతో పాటు జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సంబంధిత ప్రాంతాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పర్యటన ప్రశాంతంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

## గొల్లప్రోలు లో టిడిపి పార్టీ తమ్ముళ్ల జోష్





**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి) ప్రతినిధి .బోర శివారెడ్డి.** గొల్లప్రోలు లో గుండ్ర సుబ్బన్న ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ పిఠాపురం నియోజవర్గానికి రూపురేఖరు మారబోతున్నాయంటూ గుండ్ర సుబ్బారావు గొల్లప్రోలు లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న టిడిపి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు. గొల్లప్రోలు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ఆదేశాల మేరకు బుధవారం గుండ్ర సుబ్బన్న ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ నిర్వహించారు. సమగ్ర అభివృద్ధిలో భాగంగా గొల్లప్రోలు నగర పంచాయతీ గ్రేడ్-3 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ.. హోదా సీఎం చంద్రబాబు కు పిఠాపురం నియోజవర్గం ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ఆదేశాల మేరకు గొల్లప్రోలు టౌన్ అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు అధ్యర్యంలో పట్టణ కార్యాలయంలో భారీ కేకు కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ పిఠాపురం నియోజవర్గం రూపురేఖలను మారుస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మరియు మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా మున్సిపాలిటీ హోదా మంజూరు చేసిన మున్సిపల్ శాఖా మం త్రి. పొంగురు నారాయణ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ నిర్ణయంతో స్థానిక సంస్థల ఆదాయం పెరిగి.. ప్రజల పై ఎలాంటి భారం లేకుండా, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతులు మరింత మెరుగుపడను న్నాయి. గొల్లప్రోలును ప్రధాన వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దుతూ, కాకినాడ జిల్లా పురోగతికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలేనిదిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో టిడిపి పార్టీ నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

**సిద్దిపేట :** యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి నిర్వహించిన జూమ్ సమావేశంలో కలెక్టర్ రబీ సీజన్ 2025-26 వరి కొనుగోలు ఏర్పాట్లపై ఆర్డీవోలు,సివిల్ సప్లై, మెప్మా, డిఆర్డీఏ,తహసీల్దార్లు, డిసిఓ, డిఏఓ, డీఎం మార్కెటింగ్ తదితర అధికారులకు సమగ్ర దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ఈ రబీ సీజన్‌లో అంచనాలకు మించి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి మండలంలో తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఏపిఎం, మహిళ సమాఖ్య ఓపిఓలు, మార్కెటిం గ్, అగ్రికల్చర్ అధికారులతో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని కొనుగోలు ప్రక్రియను సమర్థవం తంగా నిర్వహించేందుకు ముందస్తు సమావేశాలు నిర్వహిం చాలని ఆదేశించారు. జిల్లాలోని 421 కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, తాలు తీసే యం త్రాలు,




టార్పాలిన్ షీట్లు, బ్లోయర్లు, తాగునీటి సదుపాయం, టెంట్లు, విద్యుత్ కనెక్షన్, వేయింగ్ మిషన్లు, కార్మికులు తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించాలని తెలిపారు. మార్కెట్ గోదాముల్లో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాన్ని గుర్తించి నిల్వ సదుపాయాలు కల్పించాలని, అవసరమైతే కాటన్ మిల్లులను కూడా వినియోగించుకోవాలని డీఎం మార్కెటింగ్‌ను ఆదేశించారు.

## మహిళల పై అసభ్యకర వ్యాఖ్యలను ఖండించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి.




**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.** మహిళలపై రాధాకృష్ణ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకం. నాయకుల ని హేళన చేస్తూ ఇంట్లోని మహిళలను అవమానిస్తూ వెటకారం.. ప్రజల్లో మావిగన్ ప్రతిపాదనపై చర్చను దారిమళ్లించేందుకే మహిళలపైన దూషణలు... మహిళలపై ఇలాంటి బాషను మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించిన వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మీడియా ముసుగు వేసుకొని చంద్రబాబు, ఏబి యన్ రాధాకృష్ణ చేస్తున్నది ఏమిటి..ప్రతిపక్ష నాయకుల కుటుంబీకుల గురించి ఇలాగేనా రాసేది మీలాంటి వాళ్ళు సమాజానికి హానికరం. మహిళల గురించి ఎబి యన్ రాధాకృష్ణ తప్పుగా మాట్లాడారు. అతని మాటల్ని ఖండించాల్సింది పోయి.. చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ట్వీట్స్‌తో వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. మహిళలంటే కూటమి నేతలకు ఎంత గౌరవమో ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు అర్థమైంది. ఏబీఎన్ రాధాకృష్ణ మహిళలపై దిగజారి వ్యాఖ్యలు చేయించడం దుర్మార్గం. మహిళలకు ఏబీఎన్ రాధాకృష్ణ క్షమాపణలు చెప్పాలి. ప్రభుత్వం అతడిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. నీ తప్పుడు రాతలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి..మీడియా ముసుగులో నీచ రాజకీయాలా అని ప్రశ్నించారు.

## పిఠాపురం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసేందుకు ఆమోదం

**మృత్ భారత్ స్టేషన్ పథకం కింద పిఠాపురం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసేందుకు సానుకూలంగా స్పందించి ఆమోదం తెలిపినందుకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు,,నరేంద్రమోదీ ధన్యవాదాలు తెలిపిన గొల్లప్రోలు బిజెపి నాయకులు,,**



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.** గొల్లప్రోలు బిజెపి పట్టణ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో, బిజెపి నాయకులు చిట్టా మధు మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలోను, ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడంలోను కేంద్ర ప్రభుత్వం ఒక ముఖ్యమైన మైలురాయి అని, పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజక వర్గానికి ఇదొక వరమని పిఠాపురం, దేశం నలుమూలల నుండి భక్తులను ఆకర్షిస్తున్న ఒక ప్రముఖ ఆధ్యాత్మిక గమ్యస్థానంగా ఉందని, ఆధునికమైన, అన్ని సౌకర్యాలతో పిఠాపురంలో మోడల్ స్టేషన్ అభివృద్ధి చేయడం యాత్రీకులకు ఎంతో ప్రయోజనకరం కాగలదన్నారు. ప్రతిపాదిత అభివృద్ధి పనులు ప్రయాణికుల యాత్రానుభవాన్ని గణనీయంగా, మెరుగుపరుస్తాయన్నారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ పరిధిలోకి పిఠాపురం రైల్వే స్టేషన్ రూ. 37.25 కోట్లతో అభివృద్ధి పనులు మారనున్న పిఠాపురం రైల్వే స్టేషన్ రూపురేఖలు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ కృషితో పిఠాపురం రైల్వే స్టేషన్ సకల సౌకర్యాలుతో సర్వాంగ సుందరంగా ముస్తాబు కానుంది. పిఠాపురం రైల్వే స్టేషన్ ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద అభివృద్ధి చేయాలని, ఆయన చేసిన ప్రతిపాదనలకు కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. 37.25 కోట్లతో స్టేషన్లో మౌలిక వసతులు అభివృద్ధి చెందింది గత పిఠాపురం పర్యటనలో శ్రీ పవన్ కళ్యాణ్ క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన సందర్భంలో రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలు అశుభ్రత దుర్గంధం వెదజల్లుతుండాన్ని చూశారు. రైల్వే స్టేషన్ పరిశ్రమ తక్షణం శుభ్రం చేయాలన్న అధికారులకు ఆదేశించారు. జనవరి నెలలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవి తో సమావేశం సందర్భంగా పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్చించారు. ఆధ్యాత్మిక ముఖ్య పట్టణమైన పిఠాపురం రైల్వే స్టేషన్ దూర ప్రాంతాల నుంచి యాత్రికులు వస్తున్నారని వారి సౌకర్యార్థం అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేయాలని కోరారు. శ్రీ పవన్ కళ్యాణ్ అభ్యర్థన పట్ల సానుకూలంగా స్పందించిన రైలు కేంద్ర రైల్వే మంత్రి శాఖ పిఠాపురం స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ గా అభివృద్ధి చేసేందుకు ముందుకొచ్చింది. స్టేషన్ భవనం ,ముఖ ద్వారంతో పాటు,దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలతో కూడిన విశ్రాంతి గది నిర్మాణం, అత్యాదనిక టాయిలెట్లు డ్రైనేజీ వ్యవస్థ కేబులింగ్ ప్లాట్ ఫారం, అభివృద్ధి షెల్టర్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపట్టనుంది. పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు సహాయ సహకారాలు అందించిన గౌరవ ప్రధాని నరేంద్రమోదీ , మంత్రి తక్షణం స్పందించిన రైల్వే శాఖ శ్రీ అశ్విని వైష్ణవ్ పిఠాపురం అభివృద్ధికి నిరంతరం మద్దతిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ , కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మలిరెడి నారాయణరావు, కర్రి సత్యనారాయణ, బుర్రా సీతారామాంజనేయ, ఓబీసీ కోశెట్టి అడవి రాజు,తంగెళ్ళ బాబురావు, మేడసాని కామరాజు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బంజారా లేక్ కబ్జాకు గురి అవుతుందని ఎమ్మెల్యే ఫిర్యాదు

**హైదరాబాద్:** బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 1 లోని బంజారా హోటల్ పక్కన ఉన్న చెరువు కబ్జా కు గురి అవ్వుతుందని స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, స్థానికులు ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ లు చెరువు పరిసర ప్రాంతాలను పర్యటించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ బంజారా లేక్ గా ప్రసిద్ధి గాంచిన ఈ చెరువు పూర్తిగా కలుషితం అవడమే కాకుండా కబ్జాలకు గురివుతుందని స్థానిక ఎమ్మెల్యే దానం, కాలనీ వాసులు ఫిర్యాదు చేశారన్నారు. ఈ చెరువు గతంలో నలభై ఏళ్ల క్రితం స్వచ్ఛమైన నీటితో ఉండేదని, ప్రస్తుతం దుర్గంధంతో అత్యంత దయనీయస్థితిలో ఉందన్నారు. ఈ చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో పలు భవనాలు నిర్మాణం అయ్యాయని తెలిపారు. చెరువు పక్కన ఉన్న ఆలయంలో పండగలు జరుపుకునే పరిస్థితి లేదని, ఎఫ్ టి ఎల్ పరిధిలో రోడ్డు వేసి అన్యాక్రాంతం చేశారని స్థానికులు ఫిర్యాదు చేశారన్నారు. వీరి ఫిర్యాదు పై ఎంక్వయిరీ చేసిన పిదప తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ మంచి నీటితో పలు కాలనీ వాసులు ఈ చెరువు నీటిని గతంలో వాడుకునే వారని,ఇదే చెరువులో బతుకమ్మ, వినాయక నిమజ్జనాలు కూడా జరిగేవని, చుట్టు ప్రక్కన ఉన్న అన్ని కమర్షియల్ భవనాల సీవరేజ్ పైపుల నుండి కలుషిత జలాలు ఈ చెరువులో చేరడం వలన దుర్గంధ భరితంగా మారిందన్నారు. ఇలానే నగరంలో మరి కొన్ని చెరువులు, స్థలాలు కబ్జాకు గురి అయిన వాటి గురించి హైడ్రా కు ఫిర్యాదు చేశామన్నారు. ఈ చెరువు కబ్జా విషయమై ఫిర్యాదు చేసిన తక్షణమే స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ధన్యవాదాలు తెలిపారు.

# మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించలేని వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

## స్కూల్ ను సీజ్ చేయాలి ఎ ఐ యస్ ఎఫ్ మరియు ఎ ఐ వై ఎఫ్

**నంద్యాల ఎప్రిల్ = 8 ప్రజాజ్యోతి (రిపోర్టర్ యస్.భాస్కర్)** విద్యార్థుల పర్యవేక్షణ పై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ యజమాని వెంకట్రాముడు పై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్లో జరిగిన సంఘటనపై న్యాయం జరిగేంతవరకు ఎ ఐ యస్ ఎఫ్ మరియు ఎ ఐ వైఎఫ్ పోరాటం ఆగదు వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ లో జరిగిన ధర్నా కార్యక్రమంలో అధికార యంత్రాంగాన్ని హెచ్చరించిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎర్రిస్వామి డీఈవో స్పందించకపోతే రేపు డీఈఓ కార్యాలయ ముట్టడికి పిలుపునిస్తాం ఎ ఐ యస్ ఎఫ్ నేతలు హెచ్చరిక వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ ఘటనపై పోలీసు యంత్రాంగం, విద్యాశాఖ అధికారుల మౌనం ఎందుకు? తూతు మంత్రంగా విచారణ జరిపినటువంటి పోలీస్ యంత్రాంగం, కన్నెత్తి చూడని విద్యాశాఖ అధికారులు నంద్యాల జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి బూజు పట్టిందా. డి ఇ ఒ జనార్ధన్ రెడ్డి ఈ సంఘటనపై ఎందుకు స్పందించలేదు డి ఇ ఓ ఉన్నాడా లేడా ఎ ఐ యస్ ఎఫ్ మరియు ఎ ఐ వై ఎఫ్ నాయకులు స్కూల్ ఎదుట ధర్నా చేస్తూ ఫోన్ చేస్తే స్పందించని డి ఇ ఒజనార్ధన్ రెడ్డి వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్లో విద్యార్థినిపై జరిగినటువంటి అఘాయిత్యంపై జిల్లా విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు వీడి విచారణ చేపట్టాలని, పోలీస్ యంత్రాంగం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఉదయం ఏ ఐ




ఎస్ఎఫ్ ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర విద్యా మందిర్ స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగిందని ఎ ఐ వై ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు ఎఐయస్ ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి తెలిపారు.

# మార్నింగ్ విజిట్ అభివృద్ధి, పారిశుద్ధ్య పనులపై సమగ్ర పర్యవేక్షణ "కమిషనర్ రాకేష్ చంద్ర

**కడప ప్రజాజ్యోతి ఏప్రిల్ 08** కడప నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్ర నేడు నిర్వహించిన మార్నింగ్ విజిట్‌లో భాగంగా నగరంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి మరియు పారిశుద్ధ్య కార్యక్రమాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా 5వ డివిజన్‌లో క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. వీధుల శుభ్రత, చెత్త సేకరణ విధానం, డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ, పారిశుద్ధ్య కార్మికుల పనితీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం నగరపాలక సంస్థ ప్రధాన బాధ్యత అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అనంతరం 4వ డివిజన్‌లో ఇటీవల నిర్మించిన రహదారి పనులను పరిశీలించారు. రహదారి నాణ్యత, ఉపయోగించిన నిర్మాణ సామగ్రి



ప్రమాణాలు, పనుల అమలు విధానం వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించారు. పనులు నిబంధనలకు అనుగుణంగా జరిగాయా అనే విషయంపై సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ప్రశ్నించి, అవసరమైన సూచనలు



జారీ చేశారు. రహదారులు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ మరియు పారిశుద్ధ్య విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రా ఒడిశా సరిహద్దుల్లో అంతర్ రాష్ట్ర ఉమ్మడి దాడులు.

**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.** ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో అంతర్ రాష్ట్ర ఉమ్మడి దాడులు ఆంధ్రా-ఒడిశాసరిహద్దులో జరుగుతున్న నాటు సారా తయారీ మరియు అమ్మకాల పై శ్రీకాకుళం డిప్యూటీ కమీషనరు డి. శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ పి. రామచంద్రా రావు, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ ఆఫీసర్ సి. హెచ్. తిరుపతి నాయుడు ఆదేశాల మేరకు ఒడిశా రాష్ట్ర గంజాం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్తో సంయుక్తముగా దాడులు నిర్వహించారు. ఆంధ్రా లోని పాతపట్నం, మరియు మెళియాపుట్టి మండలాల యొక్క ఆంధ్ర-ఒడిశా బోర్డర్ నందు ఉన్న ఒడిశా గ్రామాలైన 1.సింగుపూర్ 2.పెద్ద బురుజోల మరియు 3.చిన్న బురుజోల గ్రామాలపై అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సుపెరింటెండెంట్లు అయిన పి. రామచంద్ర కుమార్ మరియు పి. మురళి పర్యవేక్షణలో ఆధ్వర్యములో శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం, పలాస, టెక్కలి స్టేషన్ హౌస్ ఆఫీసర్లు మరియు వారియొక్క సిబ్బంది మరియు శ్రీకాకుళం ఈ.ఎస్. టాస్క్ ఫోర్స్ మరియు పలాస ఏ.ఈ.ఎస్. టాస్క్ ఫోర్సు ఎన్ఫోర్స్మెంట్ విభాగం వారు ఒడిషా రాష్ట్ర లోని గజపతి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్, పర్లాఖిముండి రేంజ్ ఇన్స్పెక్టర్, గజపతి జిల్లా మొబైలు యూనిట్ ఇన్స్పెక్టర్, పర్లాఖిముండి ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్



మరియు వారి యొక్క సిబ్బంది కలిసి సంయుక్తముగా దాడులు జరిపి సుమారు 10500 లీటర్ల పులిసిన మోహవా వూటను ధ్వంసం చేసి, 1080 లీటర్ల నాటు సారాయిని స్వాధీనము చేసుకొని మూడు కేసులు నమోదు చేయడమైనదని ఒక ప్రకటనలో పాతపట్నం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కోట కృష్ణారావు తెలిపారు. ఈ గ్రామాలలో నాటు సారా తయారవుతున్నదని ఇంటెలిజన్స్ రిపోర్ట్ ఉన్నందున ఈ దాడులు చేయడమైనదని, మరిన్ని దాడులు జరుపుతామని ఆయన తెలిపారు.

ఇట్లు
కోట కృష్ణ రావు,
ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్,
ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్,
పాతపట్నం.

# మన రాష్ట్ర రాజదాని అమరావతి జయహో అంట్టు అక్షర క్రమంలో కూర్చున్న విధ్యార్థులు

**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 8 ప్రజాజ్యోతి ప్రతినిది జ.మదుసుదన్ రెడ్డి** ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతిగా రాష్ట్రపతి గారి ఆమోదం ఆరవ తేదీ సోమవారం ఆమోదించిన సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లోని కే పి జి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో విద్యార్థులతో మన రాజధాని అమరావతి పేరుతో అక్షర క్రమంలో కూర్చుని అమరావతిగా ఏర్పడి అమరావతికి జై, తెలుగు తల్లికి జై, భారత్ మాతాకీ జై, జయహో అమరావతి అంటూ నినాదాలతో విద్యార్థులు అమరావతికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మన రాష్ట్రపతి గారు శ్రీమతి ద్రౌపతి ముర్మ గారికి ధన్యవాదాలు, మన ప్రధానమంత్రి గౌరవనీయులు పెద్దలు నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు, హోం శాఖ మాత్యులు అమిత్ షా గారికి, స్పీకర్ గారికి ధన్యవాదాలు, పార్లమెంట్ సభ్యులకు, రాజ్యసభ సభ్యులు కు ధన్యవాదాలు, మన ఆంధ్రప్రదేశ్ మన ఆంధ్రప్రదేశ్ ప్రియతమ ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదాలు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రఫీ , రాజ్యలక్ష్మి, కళ్యాణి, అశ్విని, శివప్రసాద్ నాగేంద్ర మునావర్ నరేంద్ర వెంకటసుబ్బయ్య మధు పాల్గొన్నారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా



మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా చట్టపరమైన భరోసా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఒకటవ తేదీ బుధవారం ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు లోక్ సభ రెండవ తేదీ గురువారం రాజ్యసభ ఆమోదించడం జరిగింది తదనంతరం ఆరవ తేదీ సోమవారం రాజధాని అమరావతికి రాష్ట్రపతి ఆమోదం పొందడం జరిగింది రాష్ట్రపతి సంతకం తర్వాత గెజిట్ విడుదల చేసిన కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి విద్యార్థులకు ఈ విషయం తెలుపుతూ అమరావతి యొక్క విశిష్టతను తెలుపుతూ అమరావతి శాతవాహనుల కాలంలో గౌతమీపుత్ర శాతకర్ణి ధాన్యకటకంగా ప్రసిద్ధి చెంది అంతర్జాతీయంగా బౌద్ధ క్షేమంగా శిల్పకళా వైభవానికి మన తెలుగువారి సంస్కృతికి మహోన్నతంగా అమరావతి ఆలయం శివుని యొక్క యొక్క ఆలయంగా ఆధ్యాత్మికంగా ప్రసిద్ధి చెందిన వైభవాన్ని గుర్తుచేయడం జరిగింది

## ఆల్మాస్‌పేట సర్కిల్ పేరు మార్పు ప్రతిపాదనను తీవ్రంగా ఖండిస్తున్నాం

-- బొమ్మన విజయ్ బిజెవైఎం స్టేట్ సెక్రటరీ



**కడప ప్రజాజ్యోతి (ప్రతినిధి), ఏప్రిల్ 08:** కడప నగరంలోని చారిత్రాత్మక ప్రాధాన్యం కలిగిన ఆల్మాస్‌పేట సర్కిల్ పేరును "టిప్పు సుల్తాన్ సర్కిల్"గా మార్చే ప్రయత్నాలను భారతీయ జనతా పార్టీ తరపున బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజల అభిప్రాయాలు, మనోభావాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రాంతాల పేర్లను మార్చడం పూర్తిగా అభ్యంతరకరమని ఆయన పేర్కొన్నారు. చరిత్రపరంగా వివాదాస్పదంగా భావించబడే వ్యక్తుల పేర్లను నగరంలోని ముఖ్య ప్రాంతాలకు ఇవ్వడం వల్ల సామాజిక సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరియు స్థానిక మున్సిపల్ అధికారులు ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హిందూ సంఘాలు, భారతీయ జనతా పార్టీ మరియు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## వైభవంగా తనూశ్రీ ఓణీల అలంకరణ వేడుక

చిన్నారిని ఆశీర్వదించిన టిడిపి రాష్ట్ర నాయకులు ముప్వా శ్రీనివాస్
వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి గోడేటి రవి



**ఎటపాక, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల కేంద్రంలో రాచబంటి వారి ఇంట ఓణీల అలంకరణ వేడుక కన్నుల పండువగా జరిగింది. బుధవారం మండల కేంద్ర నివాసితులు రాచబంటి ముత్యాలరావు - భవాని దంపతుల ఏకైక కుమార్తె తనూశ్రీ ఓణీల అలంకరణ వేడుకను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు సందడి చేశారు. ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర నాయకులు ముప్వా శ్రీనివాస్ విచ్చేశారు. వారితో పాటు ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి గోడేటి రవి కుమార్, ఎటపాక మాజీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, ఐ టిడిపి మండల ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్ హాజరై చిన్నారి తనూశ్రీకి శుభాకాంక్షలు తెలిపి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ముప్వా శ్రీనివాస్, దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ.. రాచబంటి కుటుంబ సభ్యులకు తమ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ వేడుకలో టిడిపి నాయకులు పసుపులేటి రాంబాబు, గోసుల వీర్రాజు, ఊకే ముత్తయ్య, పాశం రాజు, దాడి ప్రవీణ్, మేకల శేషు తదితరులు పాల్గొన్నారు. బంధుమిత్రుల మధ్య ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. వేడుకకు విచ్చేసిన అతిథులను రాచబంటి కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించి సత్కరించారు.

## ఏపీలో ఉపాధ్యాయుల ప్రమోషన్లపై తాజా అప్డేట్



**నంద్యాల ఎప్రిల్ = 8 ప్రజాజ్యోతి రిపోర్టర్ యస్.భాస్కర్** ఉపాధ్యాయుల ప్రమోషన్స్ ప్రక్రియలో మరో ముఖ్యమైన అడుగు ముందుకు పడింది. సాధారణ సీనియారిటీ జాబితాల ధ్రువీకరణ కోసం అమరావతిలోని విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయంలో ఏప్రిల్ 13 నుండి 17 వరకు వివిధ జోన్ల వారీగా సీనియారిటీ జాబితాలను తనిఖీ చేయనున్నారు. ఈ ప్రక్రియ అనంతరం ఫైనల్ సీనియారిటీ జాబితాలు విడుదల అవుతాయి.

## ఆల్మాస్ పేట సర్కిల్ పేరు మార్పు ఓటు బ్యాంకు రాజకీయమే: బొమ్మన విజయ్




**కడప ప్రజాజ్యోతి (ప్రతినిధి), ఏప్రిల్ 08:** కడప నగరంలోని ఆల్మాస్ పేట సర్కిల్ పేరును టిప్పు సుల్తాన్ సర్కిల్‌గా మార్చే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మునిసిపల్ కమిషనర్ రాకేష్ చంద్రను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా బొమ్మన విజయ్ మాట్లాడుతూ, ఆల్మాస్ పేట వంటి చారిత్రాత్మక పేరును మార్చాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. వివాదాస్పద వ్యక్తుల పేర్లను కూడళ్లకు పెట్టడం ద్వారా నగరంలో ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. నగర అభివృద్ధిని పక్కనబెట్టి ఇలాంటి అనవసర నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదని పేర్కొన్నారు. వెంటనే ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోకపోతే బీజేపీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## బిజినెస్

### రెపో రేటు యథాతథం
### ఈఎంఐలపై ఉపశమనం లేదు




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతూ రెపో రేటును 5.25 శాతం వద్ద కొనసాగించాలని ద్రవ్య విధాన కమిటీ నిర్ణయించింది. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మాంద్యంలోకి నెడుతున్నప్పటికీ వడ్డీ రేట్లలో తగ్గింపు లేకపోవడం నిరాశ కలిగించింది. ఈ కమిటీకి ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వం వహిస్తున్నారు. ఈ నిర్ణయంతో గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలపై ఈఎంఐలు తగ్గే అవకాశాలు తగ్గిపోయాయి. వడ్డీ రేట్లలో కోత కోసం ఎదురుచూస్తున్న సామాన్యులకు ఇది నిరాశ కలిగించే అంశంగా మారింది.కార్పొరేట్ ప్రయోజనాలను పరిరక్షించే కేంద్ర విధానాలు కొనసాగుతున్నప్పటికీ, సామాన్యుడి కుటుంబ బడ్జెట్‌పై ప్రభావం చూపే వడ్డీ భారాన్ని తగ్గించడంలో ఆర్‌బిఐ విఫలమవుతోంది. విదేశీ మార్కెట్లలో ఉన్న అనిశ్చితి భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రాబోయే నెలల్లో ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక రూపాయి విలువ పడిపోకుండా నియంత్రించడం కూడా ఆర్‌బిఐ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అదే సమయంలో ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6 శాతం పరిధిలో (4 శాతం లక్ష్యంతో) నియంత్రించడానికి చర్యలు కొనసాగుతున్నాయి.

### ఐపీఓ అనుమతుల చెల్లుబాటు
### గడువు పొడిగించిన సెబీ




తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)ల నిర్వహణకు ఇచ్చిన అనుమతుల చెల్లుబాటు గడువును సెప్టెంబరు 30 వరకు సెబీ పొడిగించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల, మార్కెట్లు ఒడుదొడుకులకు లోనవుతుండటంతో పలు కంపెనీలు పబ్లిక్ ఇష్యూలను వాయిదా వేయాలని యోచిస్తున్నాయి. సెబీ తీసుకున్న తాజా నిర్ణయంతో ఇలాంటి కంపెనీలకు ప్రయోజనం కలగనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి 2026 సెప్టెంబరు 30 మధ్య ముగియనున్న ఐపీఓ నిర్వహణ అనుమతుల చెల్లుబాటు సమయాన్ని, 2026 సెప్టెంబరు 30 వరకు పొడిగిస్తున్నట్లు సెబీ తెలిపింది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబరు 30 మధ్య, కనీస ప్రజల వాటా నిబంధనలను పాటించాల్సిన గడువు ముగియనున్న కంపెనీలపైనా ఎలాంటి చర్యలు చేపట్టబోమని తెలిపింది. కొవిడ్-19 పరిణామాల సమయంలోనూ ఇదే తరహా ఉపశమన చర్యలను సెబీ చేపట్టింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం.. సెబీ అనుమతులు లభించాక 12 లేదా 18 నెలల్లోగా పబ్లిక్ ఇష్యూను కంపెనీలు నిర్వహించాలి. పశ్చిమాసియా అనిశ్చితుల్లో మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతుండటంతో, కేపిటల్ మార్కెట్ల నుంచి నిధుల సమీకరణ, 25% కనీస ప్రజల వాటా నిబంధన పాటింపు విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సెబీకి పలువురు విన్నవించారు. దీనిని పరిగణనలోకి తీసుకుని, ఐపీఓ అనుమతుల చెల్లుబాటు గడువును పెంచాలని సెబీ నిర్ణయించింది.

# ఇండియాలో యూరియా సంక్షోభం



మధ్యప్రాచ్య యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ప్రతీ దేశం పైనా, ప్రతీ రంగం మీదా పడింది. భారత్‌లోనూ ఇదే పరిస్థితి కనబడుతోంది. దేశంలో ప్రధాన ఎరువైన యూరి యా కొరత ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మోడీ సర్కారుకు ముందు చూపు లోపించడం కారణంగానే ఈ పరిస్థితి ఎదురువుతో ందని వివరిస్తున్నారు. అలాగే రైతులు యూరియా వినియోగం పెంచారనీ, పర్యవేక్షించాల్సిన యంత్రా ంగాలు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో యూరియా సంక్షోభం తీవ్రమై, అది ఆహార ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేంద్రంలోని మోడీ సర్కారు నిద్ర వీడి ప్రస్తుత సమస్యకు పరిష్కారం వెతకాలని సూచిస్తున్నారు. మధ్యప్రాచ్యంలో జరుగుతోన్న యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. అలాగే ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. చమురు, గ్యాస్ సరఫరాలో అంతరాయంతో పలు రంగాలు ప్రభావితమవుతున్నాయి. ముఖ్యంగా ఎల్‌ఎన్‌జీ సరఫరా తగ్గడంతో భారత్‌లో యూరి యా ఉత్పత్తి దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక రైతులు ఎన్‌పీకే ఎరువుల సరైన నిష్పత్తిని పాటించడం లేదని అధికారులు చెప్తున్నారు. శాస్త్రీయంగా సరైన ఎరువు నిష్పత్తి 4:2:1 (నైట్రోజన్:ఫాస్పరస్:పొటాష్)గా ఉండాలి. ఇందులో నైట్రోజన్ భాగమే యూరియా. ఇది పంటలకు తక్షణ ఫలితాలు ఇస్తుంది కానీ దీర్ఘకాలంలో నేల సారాన్ని తగ్గిస్తుంది. యూరియాలో 46 శాతం నైట్రోజన్ ఉంటుంది. భారత్‌లో రైతులు అధిక దిగుబడుల కోసం యూరియాను ఎక్కువగా వాడుతున్నారు. సరైన నిష్పత్తి 4:2:1 కాగా.. ప్రస్తుతం ఇది సగటున 9:3:1కి పెరిగింది. అంటే ప్రతీ ఒక కిలో పొటాష్‌కు రైతులు 9 కిలోలకు పైగా నైట్రోజన్‌ను వాడుతున్నారు. కొన్ని రాష్ట్రాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఉదాహరణకు, నాగాలాండ్‌లో 1కిలో పొటాష్‌కు 101 కిలోల నైట్రోజన్ వాడుతున్నారు. తెలంగాణలో ఇది 12.6 కిలోలుగా ఉంది. నిపుణులు చెప్తున్నదాని ప్రకారం.. రైతులు అధిక యూరియా వాడడం వల్ల నేల నాణ్యత తగ్గింది. దీంతో మరింత యూరియా అవసరం అవుతోంది. ఎల్‌ఎన్‌జీ సరఫరా తగ్గడంతో యూరియా ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉంది. అందుకే, నిపుణులు నైట్రోజన్ వినియోగాన్ని 9.3 కిలలో నుంచి 4 కిలోలకు తగ్గించాలని సూచిస్తున్నారు. అయితే ఇది అమలు చేయడం సులభం కాదనీ, ఎందుకంటే నేల ఇప్పటికే నైట్రోజన్‌పై ఆధారపడే స్థితికి చేరుకుందని వారు చెప్తున్నారు.

## భారతవృద్ధికి ముడి చమురు విఘాతం




పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధంతో భగ్గుమంటున్న చమురు మంట భారత వృద్ధి రేటుకు విఘాతాన్ని కల్పించనుందని అంతర్జాతీయ ఫైనాన్షియల్ దిగ్గజం మోర్గన్ స్టాన్లే హెచ్చరించింది. ముడి చమురు ధరలు ఒక్క త్రైమాసికం పాటు బ్యారెల్‌కు 150 డాలర్లకు చేరితే ఆర్థిక సంవత్సరం 2026-27లో భారత వృద్ధి 5.7 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందని విశ్లేషించింది. కరోనా మహమ్మారి తర్వాత భారత్ నమోదు చేసే అత్యల్ప వృద్ధిరేటు ఇదే అవుతుందని మంగళవారం విడుదల చేసిన చేసిన నివేదికలో తెలిపింది. ప్రస్తుతం బ్రెంట్ క్రూడ్ ధర ఇప్పటికే 111 డాలర్ల పైనే కొనసాగుతుండటం.. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి వద్ద నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ అంచనాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. చమురు ధరల పెరుగుదల దేశ ఆర్థిక స్థిరత్వాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీసే అవకాశం ఉంది. ఒకవేళ చమురు 150 డాలర్ల మార్కును తాకితే.. వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ గరిష్ట పరిమితి అయిన 6 శాతం దాటిపోవచ్చని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. దీనికి తోడు కరెంట్ అకౌంట్ లోటు (సీఏడీ) కూడా జీడీపీలో 3 శాతానికి పెరిగే ముప్పు ఉంది. సాధారణ పరిస్థితుల్లో బ్రెంట్ క్రూడ్ సగటున 95 డాలర్ల అంచనాతో భారత జీడీపీని గతంలోని 6.5 శాతం నుంచి 6.2 శాతానికి తగ్గించింది. అలాగే ద్రవ్యోల్బణం అంచనాను 5.1 శాతానికి పెంచడం గమనార్హం. ఈ వృద్ధి మందగమనానికి ప్రధానంగా మూడు కారణాలను నివేదిక విశ్లేషించింది. ఇంధనం, ముడి సరుకుల ధరలు పెరగడం వల్ల ఉత్పత్తి వ్యయం అధికమై తయారీ రంగంపై ప్రభావం పడుతుంది. రెండోది నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల సామాన్యుల కొనుగోలు శక్తి తగ్గి వినియోగం మందగిస్తుంది. ఇక మూడో కారణం అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతల వల్ల ప్రభావిత ప్రాంతాలకు ఎగుమతులు తగ్గడం. వెరసి, ముడిచమురు ధరల పెరుగుదల భారత ఆర్థిక వ్యవస్థపై బహుముఖ ప్రభావం చూపే అవకాశం ఉందని మోర్గాన్ స్టాన్లీ స్పష్టం చేసింది.

### భారీగా తగ్గిన చమురు ధరలు



ఇరాన్‌పై తలపెట్టిన సైనిక దాడులను రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్లపై తక్షణ ప్రభావం పడింది. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ భయాలు తాత్కాలి కంగా తొలగిపోవడంతో ముడి చమురు ధరలు భారీగా పడిపోయాయి. స్టాక్ మార్కెట్లు సానుకూలంగా స్పందిం చాయి. గత కొన్ని వారాలుగా హర్మూజ్ జలసంధి వద్ద నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా పెరుగుతూ.. వచ్చిన ముడి చమురు ధరలు, ట్రంప్ ప్రకటనతో 100 డాలర్ల కంటే దిగువకు పడిపోయాయి. హర్మూజ్ జలసంధిని ఇరాన్ తిరిగి తెరవాలనే షరతుపై దాడులను నిలిపివేస్తున్నట్లు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' లో వెల్లడించారు. అమెరికా ప్రధాన సూచీల ఫ్యూచర్స్ 2 శాతానికి పైగా పెరిగాయి. ప్రపంచంలోని ఐదో వంతు చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిలో ఇరాన్ ఆంక్షలు విధించడంతో సరఫరాపై ఆందోళనలు పెరిగి ధరలు పెరిగాయి. తాజా పరిణామాలతో అమెరికా మార్కెట్లతో పాటు జపాన్ నిక్కీ, దక్షిణ కొరియా కోస్పి సూచీలు పుంజుకున్నాయి.

# 'ధోనికి ఇప్పుడంత సీన్ లేదు.. ఒత్తిడిలోనూ నావి సరైన నిర్ణయాలే'




సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ హెన్రిచ్ క్లాసెన్ ఆసక్తికర విషయం వెల్లడించాడు. ఒత్తిడిలోనూ తాను సరైన నిర్ణయాలు తీసుకోవడం వెనుక ఓ కంటి డాక్టర్ ఉన్నారన్నాడు. ఐపీఎల్-2026లో సన్‌రైజర్స్ తరఫున నిలకడైన బ్యాటర్‌గా క్లాసెన్ కొనసాగుతున్నాడు.

**రెండు హాఫ్ సెంచరీలు**

గతంలో వికెట్ కీపర్‌గానూ సేవలు అందించిన క్లాసెన్‌కు.. ఇషాన్ కిషన్ (×ంష్టుఱ ఖఱంష్టుఱ) రాకతో ఈ బాధ్యతల నుంచి విముక్తి లభించింది. ఇక ఈసారి నాలుగు లేదంటే ఐదో స్థానంలోనే అతడు బ్యాటింగ్‌కు వస్తున్నాడు. ఇప్పటికి ఆడిన మూడు మ్యాచ్‌లలో వరుసగా 31, 52, 62 పరుగులు సాధించాడు. కాగా సౌతాఫ్రికాకు చెందిన క్లాసెన్ ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తాను విజయవంతమైన, నిలకడైన ఆటగాడిగా కొనసాగడం వెనుక కంటి డాక్టర్ ఉన్నారని క్లాసెన్ తాజాగా వెల్లడించాడు. ఈ మేరకు స్పోర్ట్స్‌స్టార్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..

**ఒత్తిడిలో ఉన్నప్పటికీ సరైన నిర్ణయాలు**

"కేప్‌టౌన్‌లో షెరిల్లీ అనే పేరు గల కంటి డాక్టర్ సూచనలతో నన్ను నేను మెరుగుపరచుకునే ప్రయత్నం చేస్తున్నాను. అక్కడ మేము దీనిని జుఎవ+ఎఎ అని పిలుస్తాము. ఒత్తిడిలో ఉన్నప్పటికీ సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ఇది ఉపయోగపడుతుంది. గత ఏడాది కాలంగా నాకు ఇది మంచి ఫలితాలను ఇస్తోంది. నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరిగింది. ఏ విషయంలోనైనా త్వరితగతిన స్పందించి నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాను" అని హెన్రిచ్ క్లాసెన్ చెప్పుకొచ్చాడు. ఇదిలా ఉంటే.. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడిన సన్‌రైజర్స్ ఒక్కటి మాత్రమే గెలిచింది. తదుపరి చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో శనివారం తలపడనుంది. ఈ నేపథ్యంలో సీఎస్‌కే దిగ్గజం, గాయం వల్ల ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన మహేంద్ర సింగ్ ధోని గురించి ప్రస్తావన రాగా..

**ధోనికి ఇప్పుడంత సీన్ లేదు**

"సాధారణంగా అతడు మైదానంలోకి వస్తున్నాడంటే ప్రేక్షకుల నుంచి స్పందన కారణంగా మనం చుట్టుపక్కల ఏం జరుగుతుందో వినలేము. అయితే, ఈసారి అతడు లేడు కాబట్టి ప్రేక్షకులు కాస్త నిశ్శబ్దంగానే ఉంటారు. అది మాకు కలిసి వస్తుంది. అయితే, కెప్టెన్‌గా ధోని గతేడాది కాస్తైనా ప్రభావం చూపినా ఆటగాడిగా మాత్రం పెద్దగా ఆకట్టుకోలేదు. కేవలం ఐదు నుంచి పది బంతులు మాత్రమే ఎదుర్కొన్నాడు. కాబట్టి ఒకవేళ ఈసారి కూడా జట్టుతో ఉన్నా పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు" అని క్లాసెన్ అభిప్రాయపడ్డాడు.

## స్పోర్ట్స్

### బుమ్రా వేసిన తొలి బంతినే .. సిక్సర్ కొట్టిన సూర్యవంశీ..



**గౌహతి:** రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ తన పవర్ స్ట్రోక్స్‌తో సత్తా చాటాడు. ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో బెంబేలెత్తించాడు. బుమ్రా వేసిన తొలి బంతినే అతను సిక్సర్‌గా కొట్టాడు. అనుకున్నట్లే యువ బ్యాటర్ వైభవ్ తన స్ట్రోక్ ప్లేతో ఆకట్టుకున్నాడు. గౌహతిలో జరిగిన మ్యాచ్‌లో 27 రన్స్ తేడాతో ముంబైపై ఆర్ఆర్ జట్టు గెలిచింది. సూర్యవంశీ కేవలం 14 బంతుల్లో 39 రన్స్ చేశాడు. దాంట్లో అయిదు సిక్సర్లు, ఓ ఫోర్ ఉన్నాయి. వర్షం వల్ల 11 ఓవర్లకు కుదిరించిన ఈ మ్యాచ్‌లో వైభవ్, జైస్వాల్ తొలి వికెట్‌కు 80 రన్స్ జోడించారు. ఫస్ట్ ఓవర్‌లో జైస్వాల్ 24 రన్స్ చేయగా, ఇక రెండో ఓవర్‌లో తొలి బంతినే సూర్యవంశీ సిక్సర్‌గా మలిచాడు. మేటి బౌలర్ బుమ్రా ఆ బంతిని 131 కిలోమీటర్ల వేగంతో వేశాడు. బుమ్రాను తొలిసారి ఎదుర్కొన్న వైభవ్ నిర్భయంగా ఆ షాట్ ఆడాడు. మిడిల్ అండ్ లెగ్ లెన్త్‌లో పడిన ఆ బంతిని అవలీలగా మిడాన్ మీదుగా సిక్సర్ కొట్టాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా బౌలింగ్‌లో సూర్యవంశీ రెండు సిక్సర్లు బాదడం గమనార్హం. ఇక బౌల్ట్, శార్దూల్ బౌలింగ్‌లో కూడా సిక్సర్లు దంచాడు. ఫస్ట్ బాల్‌నే సిక్సర్‌గా కొట్టిన తర్వాత బుమ్రా నవ్వుకుంటూ వెనుదిగిరిపోయాడు. ఇక ఆ ఓవర్‌లో నాలుగో బంతిని అతను బ్యాక్‌వర్డ్ లెగ్ స్వ్కేర్ మీదుగా సిక్సర్ బాదాడు. బుమ్రా వేసిన తొలి బంతినే వైభవ్ సిక్సర్ కొట్టడం వల్ల తనపై వత్తిడి తగ్గినట్లు జైస్వాల్ పేర్కొన్నాడు. ఈ మ్యాచ్‌లో జైస్వాల్ 32 బంతుల్లో 77 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. 11 ఓవర్లలో ఆర్ఆర్ జట్టు 3 వికెట్ల నష్టానికి 150 రన్స్ చేయగా, ఆ లక్ష్య చేధనలో ముంబై జట్టు 9 వికెట్లు కోల్పోయి కేవలం 123 రన్స్ మాత్రమే చేసింది.

### పాకిస్తాన్ క్రికెటర్లకు సువర్ణావకాశం




నలుగురు పాకిస్తాన్ క్రికెటర్లు లక్కీ ఛాన్స్ కొట్టారు. త్వరలో ప్రారంభం? కానున్న ఇంగ్లండ్ దేశవాళీ సీజన్ కోసం వేర్వేరు జట్లకు ఎంపికయ్యారు. మొహమ్మద్ అబ్బాస్, సుఫియాన్ ముఖీమ్‌ను డెర్బీషైర్.. ఉసామా మిర్‌ను వార్సెస్టర్‌షైర్ జట్లు ఎంపిక చేసుకున్నాయి. మొహమ్మద్ నవాజ్ టీ20 బ్లాస్ట్ (జట్టు ఖరారు కాలేదు) ఆడేందుకు అనుమతి పొందాడు. వీరందరికీ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చీూజలు జారీ చేసింది. వీరిలో నవాజ్, ఉసామా మిర్‌కు దీర్ఘకాలిక అనుమతి లభించగా.. సుఫియాన్ ముఖీమ్ జూన్ 7 వరకు మాత్రమే అనుమతి పొందాడు. మరో క్రికెటర్ అబ్బాస్‌కు సీజన్ మొత్తానికి అనుమతి లభించింది. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన మొహమ్మద్ నవాజ్, స్పిన్ బౌలర్ సుఫియాన్ ముఖీమ్ ు20 బ్లాస్ట్‌లో మాత్రమే ఆడనుండగా.. ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ అబ్బాస్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌తో పాటు అన్ని ఫార్మాట్లలో ఆడతాడు. ఉసామా మిర్ విషయానికొస్తే.. ఈ వైవిధ్యభరితమైన స్పిన్ బౌలర్ అన్ని ఫార్మాట్లలో ఆడేందుకు అనుమతి పొందాడు. నవాజ్, ముఖీమ్, ఉసామా మిర్ ు20 బ్లాస్ట్‌లో ప్రతిభను చూపి, పాకిస్తాన్ టీ20 జట్టులోకి రీఎంట్రీ ఇవ్వాలని ఉవ్విళ్లూరుతున్నారు. జాతీయ జట్టులోకి తిరిగి వచ్చేందుకు వీరికి ఇది సువర్ణావకాశం.



## పెద్ద యాక్సిడెంట్.. ఇండస్ట్రీలో ఎవరూ పట్టించుకోలేదు.. హీరో ఆవేదన

టాలీవుడ్ హీరో శర్వానంద్ ఈ మధ్య చెప్పి మరీ హిట్ కొడుతున్నాడు. ఈ ఏడాది సంక్రాంతికి 'నారీ నారీ నడుమ మురారి' మూవీతో విజయం అందుకున్నాడు. ఇప్పుడు సమ్మర్‌లో 'బైకర్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో శర్వానంద్ తన కెరీర్‌లో ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకున్నాడు. శర్వానంద్ మాట్లాడుతూ.. నేనెప్పుడూ స్టార్‌డమ్‌ను దృష్టిలో పెట్టుకుని సినిమాలు చేయలేదు. కేవలం కథల్ని మాత్రమే నమ్ముకుంటూ ముందుకు వెళ్లాను. జాను మూవీ కోసం థాయ్‌లాండ్‌లో స్కైడైవింగ్ చేస్తూ పెద్ద ప్రమాదానికి గురయ్యాను. అది కేవలం సినిమా కోసమే చేశాను.. నేను ప్రాణాపాయ స్థితిలో ఉంటే ఇండస్ట్రీలో ఎవరూ స్పందించలేదు. అది చూసి బాధ పడ్డాను. అసలు నాకు ప్రమాదం జరిగిందని కూడా కొందరికి తెలియనే తెలియదు. అంటే నేను అంత తక్కువవాడినా? నేను సరిగా కష్టపడట్లేదా? నా పనైపోయిందా? అని చాలా ఫీలయ్యాను. బైకర్‌తో నేనేంటో నిరూపించుకోవాలనుకున్నాను, నిరూపించుకున్నాను అని శర్వానంద్ తెలిపాడు. ఇది విన్న అభిమానులు శర్వా మనసులో ఇంత బాధ ఉందా? అని కామెంట్లు చేస్తున్నారు.



## రాకా కేవలం సినిమా మాత్రమే కాదు.. అంతకు మించి: అట్లీ ట్వీట్ వైరల్

ఐకాన్ స్టార్ అభిమానులకు ఈ రోజు పండగే. బన్నీ బర్త్ డే సందర్భంగా అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చారు డైరెక్టర్ అట్లీ. ఎక్కడా లీక్ కాకుండా అల్లు అర్జున్- అట్లీ కాంబోలో వస్తోన్న మూవీ టైటిల్ రివీల్ చేశారు. బన్నీ పుట్టినరోజున మూవీ టైటిల్ ప్రకటించారు. అంతేకాకుండా ఫస్ట్ లుక్ పోస్టర్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. తొలిసారి వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తోన్న మూవీకి రాకా అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అట్లీ.. హీరో అ?ల్లు అర్జున్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్ డే అల్లు అర్జున్ సార్ అంటూ ట్విటర్‌లో రాసుకొచ్చారు. రాకా కేవలం సినిమా మాత్రమే కాదన్నారు. కొన్నేళ్లుగా నా వెంట మోసుకొస్తున్న భాగమన్నారు. 18 ఏళ్లుగా ఒకే ఒక్క ఆలోచనతో ఉన్నా.. ?అది ఎప్పటికీ మసకబారకుండా చూసుకున్నానని అట్లీ ట్వీట్ చేశారు. అది నన్ను పరీక్షించడమే కాకుండా తీర్చిదిద్దేలా చేసిందన్నారు. ప్రతి సందర్భంలోనూ నాకు తోడుగా నిలిచిందని రాసుకొచ్చారు. నిజం చెప్పాలంటే... ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అట్లీ పోస్ట్ చేశారు.

## సినిమా పండగకు డేట్స్ ఫిక్స్.. 99, 100వ ఆస్కార్ వేడుకల షెడ్యూల్ విడుదల!




ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకునే ఆస్కార్ అవార్డుల వేడుకలకు సంబంధించి అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కీలక ప్రకటన చేసింది. రాబోయే 99వ మరియు 100వ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవ తేదీలను అధికారికంగా ఖరారు చేస్తూ షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం, 99వ ఆస్కార్ వేడుకను 2027 మార్చి 14న, అలాగే ప్రతిష్టాత్మకమైన 100వ ఆస్కార్ వేడుకను 2028 మార్చి 5న నిర్వహించబోతున్నట్లు ప్రకటించింది. హాలీవుడ్‌లోని డాల్బీ థియేటర్ వేదికగా జరగనున్న ఈ రెండు వేడుకలు ఏబీసీ నెట్‌వర్క్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. అయితే, 2029 నుంచి ఆస్కార్ చరిత్రలో పెను మార్పులు సంభవించబోతున్నాయి. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న డాల్బీ థియేటర్ వేదికను వదిలి, 2029 నుంచి లాస్ ఏంజిల్స్‌లోని పీకాక్ థియేటర్‌లో ఈ వేడుకలను నిర్వహించాలని అకాడమీ నిర్ణయించింది. అంతేకాకుండా దశాబ్దాల పాటు కొనసాగిన టీవీ బ్రాడ్‌కాస్టింగ్‌కు స్వస్తి పలుకుతూ, 2029 నుండి ఆస్కార్ వేడుకలను నేరుగా యూట్యూబ్‌లో ప్రపంచవ్యాప్తంగా ప్రసారం చేయబోతున్నారు. 2026-2027 అవార్డుల సీజన్‌కు సంబంధించి, 2026 ఏడాది పొడవునా విడుదలయ్యే సినిమాలు అవార్డులకు అర్హత పొందుతాయని, 2027 జనవరి 21న నామినేషన్లను ప్రకటిస్తామని అకాడమీ స్పష్టం చేసింది. గత ఏడాది ప్రేక్షకుల నుంచి వ్యూస్ తగ్గిన నేపథ్యంలో గ్లోబల్ రీచ్ పెంచుకోవడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్ వైపు అడుగులు వేయడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## నేను ఇండస్ట్రీలో ఉన్నానంటే ఆ హీరోనే కారణం.. తన వల్లే..

తెరపై అవకాశాలు సంపాదించడం అంత ఈజీ కాదు. ఒక్క ఛాన్స్ రావడానికి కొందరికి ఏళ్లకు యేళ్లు పడుతుంది. మరికొందరికి వెంటనే అవకాశం వచ్చినా దాన్ని సద్వినియోగం చేసుకుని ముందుకు వెళ్లడం కష్టంగా మారుతుంది. అందులోనూ బుల్లితెర నుంచి వెండితెరకు షిఫ్ట్ అయ్యే క్రమంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. ఆ ఛాలెంజెస్‌ను దాటుకుని బుల్లితెర నటి అన్న ట్యాగ్ నుంచి స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకుంది మృణాల్ ఠాకూర్.

**సీరియల్ నుంచి సినిమాల్లోకి..**

2012లో ముజ్‌సే కుచ్ కేటి.. యే ఖామోషియాన్ సీరియల్‌లో నటించింది. తర్వాత అర్జున్, కుంకుమ భాగ్య సీరియల్‌లో యాక్ట్ చేసింది. ఆ తర్వాత మరాఠీలో ఒకే ఏడాది (2014) మూడు సినిమాలు చేసింది. అయినా మృణాల్ ఠాకూర్‌కు బ్రేక్ రాలేదు. మళ్లీ సినిమా చేయడానికి నాలుగేళ్లు పట్టింది. అయితే ఓ హీరోతో చేసిన యాడ్ వల్ల తన కెరీర్ మలుపు తిరిగిందంటోంది మరాఠీ బ్యూటీ.

**ఆ హీరో వల్లే..**

మృణాల్ ఠాకూర్ తెలుగులో సీతారామం, హాయ్ నాన్న సినిమాలతో స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం డెకాయిట్. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. హీరో రణ్‌వీర్ సింగ్ నా లక్కీ చార్మ్. నేను చిత్రపరిశ్రమలో ఉండటానికి ఆయనే కారణం. కెరీర్ తొలినాళ్లలో మోడల్‌గా ఆయనతో కలిసి ఓ హెయిర్‌బ్రాండ్ యాడ్‌లో నటించాను. ఆ వాణిజ్య ప్రకటన రిలీజైన తర్వాతే చాలామంది దర్శకనిర్మాతలు నన్ను గుర్తించడం మొదలుపెట్టారు. అందుకే ఈ సక్సెస్ క్రెడిట్ అంతా ఆయనే ఇస్తాను. ఆయన నాకెంతో సాయం చేశారు. తనెప్పుడూ సానుకూల దృక్పథంలో ఉంటాడు.

**సినిమా**

ధురంధర్ మూవీలో అయితే నాకు రణ్‌వీర్ కనిపించలేదు, హంజా మాత్రమే కనిపించాడు. అంత అద్భుతంగా నటించాడు. ఆయన ఇలాంటి బ్లాక్‌బస్టర్స్ మరెన్నో అందుకోవాలి అని చెప్పుకొచ్చింది. కాగా రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన ధురంధర్ మూవీ గతేడాది డిసెంబర్‌లో విడుదలైంది. ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ అవగా.. ఈ ఏడాది మార్చి 19న దానికి సీక్వెల్ వచ్చింది. అదే ధురంధర్: ద రివేంజ్. రూ.1500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది.



## పెద్ది ఐటమ్ సాంగ్... యంగ్ హీరోయిన్‌కు ఛాన్స్!

రామ్ చరణ్ పెద్ది మూవీ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో వస్తోన్న ఈ మూవీని రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్‌లో ఈ స్టోరీ ఉండనుంది. ఇటీవల రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా గ్లింప్స్ రిలీజ్ చేయగా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. రామ్ చరణ్ రెగ్లర్ లుక్ హైలెట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరిదశకు చేరుకుంది. అన్ని అనుకున్నట్లు జరిగితే ఏప్రిల్ 30న పెద్ది థియేటర్లలో సందడి చేయనుంది. ఈ మూవీలో ఓ స్పెషల్ ఐటమ్ సాంగ్ కూడా ఉండనుంది. ఈ పాటకు ఇప్పటికే మృణాల్ ఠాకూర్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా టాలీవుడ్‌లో మరో యంగ్ హీరోయిన్ పేరు వినిపిస్తోంది. ఇటీవలే కపుల్ ఫ్రెండ్లీ మూవీలో హిట్ కొట్టిన మానస వారణాసిని ఎంపిక చేసేందుకు మొగ్గు చూపుతున్నారని టాక్. యంగ్ హీరోయిన్ అయితే ఈ పాట మరింత హైలెట్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ సాంగ్ చేసేందుకు మృణాల్ ఠాకూర్ నో చెప్పినట్లు సమాచారం. ??అయితే మానస వారణాసి ఎంపికపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అంతకుముందు మానస వారణాసి మహేశ్ బాబు మేనల్లుడు గల్లా జయదేవ్ హీరోగా నటించిన 'దేవకీ నందన వాసుదేవ' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,